గాంధీ భారత దేశ
సంచార సంకల్పం
1-వ పేజీ

ఆంధ్రపత్రిక

ధాన్యం ధర
హెచ్చింపు వైనం
3-వ పేజీ

The Andhra Patrika, Madras. | Regd No. M. 1118. Vol 34 No 22 | TUESDAY 9th DECEMBER 1947 | వెల ఒక అణా | Founder: K. Nageswara Rao

320528

1948 అక్టోబరువరకూ ఆహారధాన్యాల రేషనింగ్ అమలుజరగక తప్పదు

కాశ్మీర్ పౌరసైన్యంలో ప్రత్యేక మహిళాదళం ఏర్పాటు

స్వచ్ఛందసేవికలకు ఆధునికాస్త్ర ప్రయోగశిక్షణ

శ్రీనగర్, డిసెంబరు 7: "స్త్రీజన రక్షణమండలి" అన్న పేరుతో కాశ్మీర్ పౌరసైన్యంలో అంతర్భాగంగా ఒక మహిళా దళం కూడా ఏర్పాటు చేయబడిందని తెలుస్తున్నది. స్థానిక విద్యాసంస్థలకు చెందిన అధ్యాపకులు, విద్యార్థినులు, నేషనల్ కాన్ఫరెన్సు కార్యకర్తల భార్యలు, కాశ్మీర్ కార్మికస్త్రీలు మొత్తం మీద 150 మందికిపైగా ఈ మహిళాదళంలో స్వచ్ఛంద సేవికలుగా చేరారు. ఈ పటాలంలో అన్ని మత వర్గాలకు చెందిన యువతులు ఉన్నారు. మొహానికి ముసుగులు వేసుకొని వర్గాలో ఉండే 25 మంది ముస్లిం స్త్రీలు సైతం మహిళా దళంలో చేరినారు.

ఈ స్వచ్ఛంద సేవికలందరికీ ఆధునిక మిలిటరీశిక్షణ ఇస్తున్నారు. శ్రీనగర్‌లో జనానాపార్కుకద్ద వీరికి శిక్షణకేంద్రం

(8 వ పేజీ చూడుడు)

బర్మా భారతీయులకు పౌరసత్వ హక్కులు

బర్మా ప్రధాని థకిన్‌నూ ప్రకటన

కాశి, డిసెంబరు 6: 'మా దేశములో స్థిరనివాస మేర్పరుచుకొన గోరువారందరికి బర్మా పౌరసత్వము లభ్యమగును. బర్మీస్ రిపబ్లిక్ పౌరులుగానుండ నిష్టపడు వారికినిబర్మా ప్రజలకును భేదమేమియుచూపబడదు. కాని బర్మాలో స్థిరపడినప్పటికి భారత పౌరులుగా నుండగోరువారు విదేశీయులుగా పరిగణింపబడెదరు' అని బర్మా ప్రధాని థకిన్నూ గారు ఒక ఇంటర్‌వ్యూలో చెప్పిరి.

10 బౌన్సుల రేషన్ విషయమై ఇప్పుడు ఆలోచించడానికే వీల్లేదని రాజన్ ప్రకటన

రాష్ట్రఆహారపరిస్థితి నేటికీ ప్రమాదకరంగా నేవున్నదనిహెచ్చరిక

తిరుచినాపల్లి, డిసెంబరు 7: "చెన్నరాష్ట్రంలో ఆహార పరిస్థితి ఇంకా చక్కబడలేదు. శీతకాలపు వర్షాలు (ఈశాన్య ఋతు పవనాలు) ఇంతవరకూ కురవలేదు. ఇటువంటి పరిస్థితుల్లో ధాన్యం మీదా, బియ్యంమీదా కంట్రోల్సు తీయటంవల్ల ఎంతవరకు లాభం చేకూరేనను చెప్పలేను. పట్టణాలలో వచ్చే అక్టోబర్ వరకు తప్పకుండా రేషన్ వుంచవలసిన అవసరం కనపడుతున్నది. అప్పటికయినా, పరిస్థితులు చక్కబడితేనే రేషన్ ఎత్తివేయటం సాధ్యపడుతుంది. రేషన్ను తిరిగీ 10 బౌన్సులు చేయటంకూడా ఇప్పట్లో సాధ్యపడదు. కాని 8 బౌన్సుల రేషన్ మానవారోగ్యానికి మొదట్లో అనుకున్నంత భంగకారిగా లేదని పరిశోధనలవల్ల తెలిసింది" అని చెన్నరాష్ట్ర ఆహార శాఖామంత్రి డా॥ రాజన్‌గారు ఈ వేళ ఇక్కడ జరిగిన ఒక సమావేశంలో ప్రకటించారు.



ధాన్యసేకరణ నిమిత్తం తీసుకునే ధాన్యాలకు ఎక్కువధరలను ఇచ్చేందుకు నిర్ణయిస్తూ నిన్న ప్రకటించాము. ఈ ధరలను పెంచటానికి కారణం, సాగుబడిఖర్చు పెరగటమే. ధరలను పెంచాము కనుక, వ్యవసాయదార్లు జనకటివలె తక్కువ ధరలు వున్నవని సరుకును దాచుకోక, అదనపు నిలవలన్నిటినీ ప్రభుత్వాన్నికి అమ్మివేస్తారని ఆశిస్తున్నాను.

ఇండియా ప్రభుత్వ వైఖరి

దేశానికి ఆహారాన్ని సమకూర్చే బాధ్యతలను ఇండియా ప్రభుత్వం కొంతవరకూ తగ్గించుకుని, రాష్ట్రప్రభుత్వాలకే ఎక్కువబాధ్యత నివ్వడానికి కొన్ని కారణాలు వున్నవి. విదేశ నాణెములరూపంలో మనకువున్న నిలవగనంలో చాలభాగాన్ని ఆహారపదార్థాల దిగుమతులకై, ఇంతవరకూ కేంద్రప్రభుత్వం వినియోగిస్తున్నది కాని దీనివల్ల జాతీయ పునర్నిర్మాణ

(8 వ పేజీ చూడుడు)

బెల్లం, పంచదారలపై ఈ నెల 8-వ తేదీనుంచీ కంట్రోల్ రద్దు

అధినివేశప్రభుత్వ అధికారప్రకటన

న్యూఢిల్లీ, డిశంబర్ 8: బెల్లం, పంచదారలపై ఈ వేళనుంచీ అన్ని విధముల కంట్రోలునూ రద్దుచేయటానికి ఇండియా ప్రభుత్వం నిశ్చయించి ప్రత్యేకగజట్‌లో ప్రకటించింది. దేశంలో వివిధ ప్రాంతాలకూ చేసే రవాణాలమీదా, పంపకం, ధరలు మొదలైన వేటిమీదను ఇకనుంచీ ఏ కంట్రోల్లూ వుండవు. ఈ ఉత్తరువు అన్ని రకాలబెల్లం, పంచదారలకు వర్తిస్తుంది. అయితే, పాకిస్థాన్ మొదలైన విదేశాలకు చేస్తేగు మతులు మాత్రం ఇదివరలో నిర్ణయించబడిన కోటాలనుబట్టి మాత్రమే వుండగలవు.

కంట్రోలుచేయబడిన హోల్‌సేల్ ధరలకే కేంద్రప్రభుత్వం, అన్ని పంచదార మిల్లులలోనూ వున్న నిలవలన్నిటిని కొనివేయటానికి నిశ్చయించుకున్నది. 1947 డిశంబర్ 8 వ తేదీనాటికి తమదగ్గరవున్న నిలవల పూర్తి వివరాలను డిశంబర్ 15 వ

(8-వ పేజీ చూడుడు)

ఇకనుంచీ ప్రీవీకౌన్సిల్‌కు అపీళ్లు ఉండవు

న్యూఢిల్లీ, డిసెంబరు 7: ఫెడరల్ కోర్టు అధికారాలను విస్తృతంచేస్తూ, ప్రివీ కౌన్సిల్‌కు అపీళ్లను నిషేధిస్తూ అధినివేశ ప్రభుత్వ న్యాయశాఖామంత్రి డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ శాసనసభలో ఒక బిల్లును ప్రతిపాదింపనున్నారు.

45 కొత్తచక్కెర ఫ్యాక్టరీల స్థాపన

రాజేన్ బాబు ప్రకటన

న్యూఢిల్లీ, డిసెంబరు 8: ఈ రోజు ఉదయం అధినివేశ శాసనసభలో ఆహారశాఖామంత్రి డా॥ రాజేంద్ర ప్రసాద్‌గారు భారత ప్రభుత్వం దేశంలో కొత్తగా 45 చక్కెర ఫ్యాక్టరీలస్థాపనకు అనుమతి ఇవ్వడానికి నిర్ణయించిందని తెలియజేశారు.

అపహృతస్త్రీ సముద్ధరణకై ఉభయ ప్రభుత్వాలూ సర్వప్రాణాన్నీ ధారపోయాలి

పార్లమెంటులో మహాత్ముని ఉద్బోధ

న్యూఢిల్లీ, డిసెంబరు 7: గాంధీమహాత్ముడు నేటి ప్రార్థనానంతరోపన్యాసంలో, అపహృతలైన స్త్రీలనురించి ప్రస్తావిస్తూ ఇలా అన్నాడు:—పాకిస్తాన్ ముస్లింస్త్రీలతో అపహృతలైన స్త్రీలవిషయం చర్చించడానికి ఇటీవల కొందరు హిందూమహిళా సేవికలు ఇండియన్ యూనియన్‌నుంచి లాహోర్ వెళ్లారు. రాజా ఘజ్నఫర్ అలీ ఖాన ప్రభృతులుకూడా ఈ సమావేశానికి హాజరైనారు. పాకిస్తాన్‌లో 25 వేలమంది హిందూ నిక్కు వనితలు యెత్తుకొనిపోబడినారనీ, పశ్చిమపంజాబులో 12000 మంది ముస్లిం స్త్రీలు అపహృతలైనారనీ, కొందరు చెప్పారు. మరికొందరు ఇవన్నీ అతిశయోక్తులనీ, అపహృతలైన స్త్రీలసంఖ్య పాకిస్తాన్‌లో అయినా ఇండియాలోనైనా ఇంత యెక్కువ ఉండదనీ అంటున్నారు. యెత్తుకొనిపోబడిన స్త్రీలనందరినీ చెరవిడిపించి యెవరి కుటుంబాలకు వానిని అప్పగించివేయవలెనని ఈ సమావేశంలో అందరూ ఏకగ్రీవంగా అంగీకరించారు. స్త్రీలను దొంగిలించుకొనిపోయిన దుండగులు ఉభయ అధినివేశాల పేరు ప్రతిష్ఠలను కళంకితం చేశారని రాజా ఘజ్నఫరాలీ అన్నాడు. ఈపని మొదట యెవరిపైపు వారు ప్రారంభించారు, ఎవరు పరువాత అనుసరించారు, లేక యెవరు యెక్కువ మందిని యెత్తుకొనిపోయినారు అన్న ప్రశ్నలు అప్రస్తుతం. జరిగిన తప్పును సరిదిద్దవలసి ఇప్పుడు మనం చేయవలసిన పని. లాహోర్‌లో ఈ మహిళా ప్రతినిధుల సమావేశంలో జరిగిన కార్యకలాపాన్ని గురించి శ్రీమతి రామేశ్వరి నెహ్రూ, శ్రీమతి మృదులా సారాభాయ్ నాకు సంక్షేపంగా తెలియజేశారు. పాకిస్తాన్‌కు కొంతమంది స్త్రీలూ, తూర్పు పంజాబుకు కొంతమంది స్త్రీలు వెళ్లి పోలీసు మిలిటరీ అధికారుల సాయంతో అపహృత స్త్రీలను విమోచన చేయడానికి ఉపక్రమించాలని వారు ఒక పద్ధతి సూచించారు. కాని ఈ పద్ధతివల్ల అట్టే ప్రయోజనం ఉండదని నా అభిప్రాయం. కొంత కొంత మంది

(8 వ పేజీ చూడుడు)

JAEGER-LECOULTRE



నెం. 2583 రు. 260/-
నెం. 2303 రు. 260/-

యావజ్జీవితం పనిచేయు బహుమతి

ఈ పండుగల తరుణములో అతనికు బహుమతులలో అత్యుత్తమమైన దానిని జాగర్‌లే కౌట్రీవారి గడియారము ఇమ్ము. అతడు మీకు ఎల్లప్పుడు కృతజ్ఞుడై యుండును. అతలు వైజాలో చూపిన వైగడి చూరములు ఎక్‌స్ట్రాప్లాట్, స్టీల్ కేసులతో రెండు అందమైన మాడెల్సు రెండున్ను ఒకేధర కలిగినవి. రు. 260/-

FAVRE-LEUBA

జనీవా — బొంబాయి — కలకత్తా

'పవిత్రభూమి' విభజన ప్రతిఘటనకు అరబ్‌ల ధర్మయుద్ధసన్నాహాలు

కైరో, డిసెంబరు 7: పవిత్రభూమి పాలస్తీనా విభజనను ఫలప్రదముగా ప్రతిఘటించేందుకు అరబురాజ్యాలు అన్ని చేరి విపుల సన్నాహాలు చేస్తున్నవి. మధ్యప్రాచ్యంలోని ముస్లింరాజ్యాలన్నీ ఈ ధర్మయుద్ధానికి ఆయత్తమగుచున్నవి. ఇందుకు సంబంధించే రేపు ఇక్కడ అత్యంత ప్రధానమైన సమావేశం ఒకటి జరగబోతున్నది. వివిధ అరబురాజ్యాల ప్రధాన మంత్రులు సమావేశమై లోగడ తయారుచేసిన వివిధ ప్రతిఘటన పథకాలను పరిశీలించి అందులో ఏదిప్రయోజనకరమో రేపు నిర్ణయిస్తారు. ప్రపంచవ్యాప్త ధర్మయుద్ధానికి రేపటి కైరో సమావేశం 'నాంది' అని అభిజ్ఞులు భావిస్తున్నారు.

ఇరాక్ ప్రధానమంత్రి సాలెగార్డ్ అమెరికన్ యునైటెడ్ ప్రెస్ విలేఖరితో సంభాషిస్తూ పాలస్తీనా విభజనమును ప్రతిఘటించడం కన్నా అరబ్ రాజ్యాలకు వేరే గత్యంతరం లేదన్నాడు. ప్రపంచంలోతటా కమ్యూనిజం వ్యాప్తిని తీవ్రంగా ప్రతిఘటిస్తున్న అమెరికా, కమ్యూనిజం ప్రబలం కావడానికి మధ్యప్రాచ్యంలో దోహదంచేసే ఈ పాలస్తీనా విభజనకు ఎందుకు సమ్మతించిందో అరబ్బులకు అర్థంకాలేదని కూడా ఇరాక్ ప్రధాని ప్రకటించాడు. అమెరికా ఇలాంటివైఖరిని అనుసరించడంవల్ల మధ్యప్రాచ్యంలోని 6 కోట్ల అరబ్బుల సుహృద్భావాన్ని కోల్పోయిందని హెచ్చరిస్తున్నాడు.

ఇంక పాలస్తీనాలో యూదు, అరబ్ సన్నాహాలు విపరీతంగా జరుగుతున్నవి. ఐక్యరాజ్యసమితి పాలస్తీనా విభజనకు నిర్ణయించిన నాటినుండీ దేశంలో ఉభయ వర్గాలూ దౌర్జన్యచర్యలకు ఉపక్రమించినవి. ఈ గోజీవరకూ 49 మంది మరణించారు.

జెరూసెలెంలోని అరబ్బులు ఒక పంచాయితీని ఏర్పాటు చేసుకున్నారు. పరిస్థితులనుబట్టి ఈ పంచాయితీ అరబ్ పౌరులకర్తవ్యాన్ని పెట్టడిస్తూ అనుసరింపవలసిన కార్యక్రమాన్ని నిర్ణయిస్తారు. స్వచ్ఛంద సైనికులకోసరం విజ్ఞప్తులు చేస్తున్నారు. సైనికుల చేర్పుకునేందుకు నగరంలో రెండు కేంద్రాలను కూడా ఏర్పాటుచేశారు.

(8-వ పేజీ తరువాయి)

సి. పి. లో ముస్లిం లీగు నాయకుల అరెస్టు

జబల్‌పూరు, డిసెంబరు 7: జబ్బల్‌పూరునగర జిల్లా ముస్లిక్‌లీగు అధ్యక్షుడును, జబ్బల్‌పూరు సంయుక్త శాంతి సంఘ ప్రముఖసభ్యుడును అగు మౌలానా ముఫ్తీహబీబుగహానల్‌ఖాస్కు ఎమ్. ఎల్. ఏను గురువారాత్రి జబ్బల్‌పూర్ పోలీసులు అరెస్టుచేసి ప్రజారక్షణ చట్టముక్రింద డిటెయిను చేసిరి. జబ్బల్‌పూర్ ముస్లిక్‌లీగు కార్యదర్శి నాజర్ అహమ్మద్‌నును ఇంకా యిద్దరు ప్రముఖ ముస్లింలీగ్లను ఈవిధంగానే అరెస్టుచేసి డిటెయిను చేసిరి. పురశాంతి భద్రతలకు భంగం కలిగించువిధమున వ్యవహరించుచుండెనని ఆరోపణ గావింపబడుచున్నది. అ. ప్రె



దొంగమార్కెట్, కంట్రోల్సు పై గాంధిమహాత్ముని దండయాత్ర

అఖిలభారతపర్యటనచేయడానికి నిశ్చయించుకున్నట్లు ఢిల్లీవర్గాల సూచన

('ఆంధ్రపత్రిక' విలేఖరి)

న్యూఢిల్లీ, డిసెంబరు 7: దొంగమార్కెటు, కంట్రోల్సుకు వ్యతిరేకంగా ప్రజాభిప్రాయాన్ని సంఘటితపరచడానికి భారతదేశ సంచారం సాగించడానికి గాంధిమహాత్ముడు నిశ్చయించుకొన్నట్లు లాబీవర్గాలద్వారా తెలుస్తున్నది.

కిసాన్ కాంగ్రెస్

న్యూఢిల్లీ, డిసెంబరు 27: రాష్ట్రీయ కాంగ్రెస్ కమిటీల అధ్యక్షులు, ప్రతినిధులు నిన్న కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులను అనివార్య రంగాగారి యాజమాన్యమున సమావేశమై అ. భా. కిసాన్ కాంగ్రెసును యింకను బలపరుచుమార్గములను గూర్చియు, రాష్ట్రీయ కాంగ్రెస్ కమిటీలయాజమాన్యమున అన్నిరాష్ట్రీయులలో శాఖలనేర్పరుచుటనుగూర్చియు చర్చించిరి.

ఆస్ట్రేలియాలో మునిసిపల్ ఎన్నికలు

ప్రధాని చీఫ్లీ ఓటమి

సిడ్నీ, డిసెంబరు 7: ఆబర్ క్రాంబీమైల్ కౌన్సిలు ఎన్నికలలో ఆస్ట్రేలియా ప్రధాని శ్రీ. ఎ. చీఫ్లీగారు ఓడిపోయిరి. విరమించుకొనుచున్న సభ్యులలో తిరిగి ఎన్నుకొనబడనివాడు చీఫ్లీ మాత్రమే ఐనను, ఈ ఓటమి విస్తృతతర రాజకీయ రంగములో యెక్కువ ముఖ్యమైనదిగా నుండదని పరిశీలకులు తలపుచున్నారు.

గంటల పంచాంగం

సర్వజిత్ సం॥ కార్తిక బ॥ ద్వాదశి 1947 సం॥ డిసెం॥ 9 మంగళవారం

మరు॥ ద్వాదశి ప 8-25 స్వా రా 8-19 వర్జ్యం రా 2-13 ల 8-53 కు.

బ॥ త్రయోదశి డిసెం॥ 10 బుధవారం

బు॥ త్రయోదశి ప 4-1 విశా రా 9-34 వర్జ్యం రా 1-50 ల 8-32 కు.

ఆంధ్రపత్రిక
సర్వజిత్ సం॥ కార్తిక బ॥ ద్వాదశి
మంగళవారము

ధరల హెచ్చింపు

ఆహార ధాన్యముల కంట్రోలు విషయమై కేంద్ర ప్రభుత్వ నిర్ణయము రేపు వెల్లడి కానున్నది. ఇంతవరకు జరిగిన ఊహాగానము వలన 1948 సంవత్సరము ఆఖరు వరకు ఆహార ధాన్యముల కంట్రోలును అమలునం దుంచుటకే అధినివేశ మంత్రివర్గము నిశ్చయించినట్లు తెలియుచున్నది.

అట్టి పరిస్థితులలో ధాన్యముల ధరలను నిర్ణయించు అధికారము రాష్ట్ర ప్రభుత్వములవరము చేయుటలో కేంద్ర ప్రభుత్వ ఉద్దేశము, విధానము విస్పష్టముగ బోధపడుట లేదు. కంట్రోలును రద్దుచేయు ఉద్దేశము లేనపుడు ధరల నిర్ణయించు అధికారము రాష్ట్రప్రభుత్వములకుగాక, కేంద్ర ప్రభుత్వమునకే యుండుట ఉచితము; అవసరము కూడ. ప్రజల ప్రధానావసరములకు సంబంధించి ప్రభుత్వ విధానము అన్ని ప్రాంతములందును ఒకే విధముగ నుండవలెను. అందుకు భిన్నముగ ప్రవర్తింప దలచిన సమయమున అసలు కంట్రోలునే రద్దుచేయుట సరియైన పద్ధతి.

ఏ రాష్ట్రమున కా రాష్ట్రము ధాన్యము ధరలను నిర్ణయించుట వలన ధరలలో ఎక్కువ వ్యత్యాసము ఉండగలదు. ఒకే పంటకు ఒకప్రాంతరైతుకు తక్కువధరయు, మరొక ప్రాంతమురైతుకు ఎక్కువ ధరయు లభించుటకు అవకాశ మేర్పడును. ఆ కారణముగ ఒక ప్రాంతమునుండి మరొక ప్రాంతమునకు దొంగ రవాణాలు జరుగగలవు. ప్రస్తుతము ఒకే రాష్ట్రమున, ఒకే జిల్లాలో మిగులు ప్రాంతములనుండి రహస్యముగ కరువు ప్రాంతములకు ధాన్యమును రవాణాచేసి కంట్రోలు ధరకు తెండు రెట్లు, మూడురెట్లు ఎక్కువధరకు విక్రయించుచుండిరి. కంట్రోలుధర ధాన్యం బస్తా 12 రూపాయిలు ఉండగ, అదేబస్తా అనేక ప్రాంతములలో 30 రూ.కు మించికూడ అమ్మకమైనది. ఇట్టి విక్రయములు విస్తృతముగ జరిగియుండ కపోవచ్చును గాని, జరిగిన విక్రయములను వేటిని ప్రభుత్వాధికారులు నివారింపలేకపోయిరని మాత్రము అంగీకరింపవలసి యున్నది. ప్రభుత్వము నిర్ణయించిన ధరకు రైట్టింపు ధర రాగల అవకాశము ఉన్నంతకాలము ప్రభుత్వ ధాన్యసంగ్రహణ విధానము సంతృప్తికరముగ సాగదనియే చెప్పవచ్చును. ధాన్యం ధరను రాష్ట్రప్రభుత్వము హెచ్చింపుట అవసరమే. కాని దొంగ క్రయ విక్రయముల నివారింపలేకున్న ఋజువస్తనము గల రైతులు వాడుకదారులు నష్టపడుటయే జరుగును. కంట్రోలు నిష్ప్రయోజనమైన కంట్రోలు పద్ధతియందు గల లోపముగాక ప్రభుత్వ అసమర్థత, అధికారుల అవినీతియే యని చెప్పకతప్పదు. అయితే ఈ సందర్భమున ప్రజల బాధ్యతకూడ లేదని కాదు. ప్రజా సహకారము లేనిది ప్రభుత్వ విధాన మేదీ జయప్రదము కాదనునది నిజము.

ధాన్యము బస్తా 1 కి దాదాపు 3 రూపాయలు హెచ్చుచేసినను ఈలోపము తొలగదు. చాటు అమ్మకము ధర దీని ననుసరించి ఇంక పెరుగనైనను పెరుగగలదు. లేక కొంతవరకు తగ్గవచ్చును. పూర్వము రైతులు కోరినధరలనే ప్రభుత్వము దాదాపు అంగీకరించినది. ఇంతవరకు ఈ హెచ్చింపును ఎవరు భరింపవలెనను విషయమున ప్రభుత్వమొక నిర్ణయమునకు రాజాలకపోయి నందునను, కేంద్రప్రభుత్వము ధరల హెచ్చింపుకు సుముఖముగ లేనందువల్లను, చెన్నరాష్ట్ర ప్రభుత్వమొక నిర్ణయమునకు రాలేకపోయెను. ఇప్పటివరకు అమలునందున్న ధరలు సరిగలేవని గుర్తించి క్రిందటి రెండు సంవత్సరములుగ ప్రభుత్వము బోనసు ఇచ్చుచుండెను. బోనసు పద్ధతి సరియైనది గాదనీ, సిద్ధాంతరీత్యా అనలు అదిరైతులకు ముట్టదని మేము మొదటి నుండియు విమర్శించుచుంటిమి. ఆ పద్ధతి నిష్ప్రయోజనమును గ్రహించుటకు రాష్ట్ర ప్రభుత్వమునకు రెండు సంవత్సరములు పట్టినది. ఆలస్యముగనైనను ప్రభుత్వము వాస్తవస్థితిని గ్రహించినందుకు అభినందింపవలసి యున్నది. ధాన్యమును పూర్వము వలె నాలుగురకములుగ గాక రెండురకములుగనే విభజించినందుకు కూడా ప్రభుత్వమును అభినందించుచున్నాము. అయితే ధాన్యసంగ్రహణ పద్ధతులలో మాత్రము ఎట్టి సంస్కరణమును ప్రవేశపెట్టలేకపోయినందుకు ప్రభుత్వమునువిమర్శింపకతప్పదు. ధాన్య సంగ్రహణ, రేషనింగ్ శాఖలందున్నంత అవినీతి, లంచగొండితనము వేరొకశాఖయందు లేదు. వేలు, లక్షల రూపాయిలనార్జించిన ఉద్యోగులకు ప్రజాసేవాభిలాషకలుగుట అసంభవము. మరొక సంవత్సరమువరకు ఆహారధాన్యముల రేషనింగు అమలునందుండక తప్పదని రాష్ట్ర ఆహారశాఖ మంత్రి డాక్టర్ రాజన్‌గారు ప్రకటించిరి. రేషనింగు అమలులోనున్న ధాన్య సంగ్రహణ బాధ్యతను ప్రభుత్వమే వహించుట ఉత్తమము. ఉత్పత్తి వినియోగదారుల సహకారసంఘముల సంస్కరించి, సుస్థిరమైన పద్ధతులపై ఏర్పాటు చేసిన నేటి కవి ధాన్యసంగ్రహణ కలాపమునందు ఎక్కువ ప్రయోజనకరముగనుండెడివి. ప్రభుత్వము ఈ సంఘముల కార్యక్రమమును విచారించుట కేర్పడిన సంఘం సిఫార్సులపై ఎట్టిచర్య తీసుకొనదలచెనో, విస్పష్టము చేయవలెను.

ధాన్యము ధర పెరుగుటతో బియ్యము ధర పెరుగుట సహజమే అయినను, ఆ పెరుగుదలను ప్రభుత్వము భరించుటకు బదులు వినియోగదారులపై విధించుట అంత హర్షణీయము గాదు. ఇతర దేశములనుండి దిగుమతి యగుచున్న ధాన్యములను మన దేశ ధరల ననుసరించి విక్రయించుచు, ఆ లేడాను ఇంతవరకు ప్రభుత్వమే భరించుచుండెను. భారత రైతాంగము తమ వంట కెక్కువ ధరలను కోరుట కిది ఒకకారణము కూడ. అట్టి పరిస్థితులలో రాష్ట్ర ప్రభుత్వము ఒక్క పర్యాయము వినియోగదారులయెడ తమకుగల బాధ్యతను వదులుకొనుట సమర్థనీయము గాదు. బియ్యము ధరను అదేవిధముగ నుంచుట వలన దొంగవిక్రయము కొంత వరకు తగ్గగల అవకాశము కూడగలదు. మిల్లులవారు అత్యధిక లాభముల పొందుటకు కూడ అవకాశము ఉండదు. ఆహారధాన్యముల దిగుమతుల తగ్గించివేయుటకు ప్రభుత్వము తీర్మానించుకొనియున్నది. కనుక ఇంతవరకు దిగుమతులపై వ్యయము చేయుచున్న ధనమును బియ్యము ధరను వెనుకటివలెనే ఉంచుటకు వినియోగింపవచ్చును. రేపు అధినివేశప్రభుత్వ విధానము వెల్లడి అయినవెంటనే రాష్ట్ర ప్రభుత్వము ఈ విషయమును పునరాలోచించి సముచితమైన నిర్ణయమునకు రాగలదని విశ్వసించుచున్నాము.

బట్టల మిల్లుల విషయమై విచారణ

ప్రభుత్వమునకు మిల్లుపనివారి సూచన

కాళీపూరు, డిసెంబరు 6: 'భారత దేశములో దాదాపు 420 బట్టల మిల్లులు కలవు. ఈ మిల్లులు యెంత ఉత్పత్తిచేయుచున్నవో, ఉత్పత్తియైన బట్టలో యెంత వినియోగమగుచున్నదో మిల్లులకు యెంత లాభము వచ్చుచున్నదో ప్రభుత్వమువారు మూడువారములలోగ్రోసాకల్యముగా విచారించవలెను.' అని కోరు విజ్ఞప్తి నొకదానిని అ. భా. బట్టమిల్లు ఫెడరేషను వారు ఇండియా ప్రభుత్వ పరిశ్రమల శాఖమంత్రికి పంపియున్నారు. ప్రతి పట్టలమిల్లులోను, దాని ఉత్పత్తిని, లాభములను అజమాయిషీ చేయుటకు ఉపసంఘముల నేర్పరుప వలెనని, ఆ ఉపసంఘములలో ప్రభుత్వ ప్రతినిధులు, కార్మికుల ప్రతినిధులు, మిల్లు యజమానుల ప్రతినిధులు ఉండవలెనని ఫెడరేషనువారు కోరుచున్నారు. కార్మికులపై యజమానులకు గల పట్టును సడలింప ప్రభుత్వమువారు ప్రయత్నింప వలెనని, మొత్తం దేశంయొక్క ప్రజలయొక్క క్షేమలాభములకు గాను ప్రభుత్వమువారు బుద్ధికుశలతతో పథకములు వేయవలెనని విజ్ఞప్తిలో ఫెడరేషనువారు కోరుచున్నారు.

(అ. ప్రె.)

తూర్పు పంజాబు పరిస్థితులు

సరిహద్దున పాకిస్థాను పోలీసుల అత్యాచారాలు

జలంధర్, డిసెంబరు 7: నేటి ప్రభుత్వ ప్రకటన ఈక్రిందివిధముగా నున్నది: అమృతసరములో అపహరింపబడిన 20 మంది స్త్రీలను, పిల్లలను చెరనుండి విడిపించి వారిని పాకిస్థాను అధికారులకువప్పజెప్పిరి. పానిపట్‌లో చెరనుండి విడిపించబడిన ఒక స్త్రీ ఆమె బంధువులవద్దకు చేర్పబడెను. సరిహద్దు దగ్గర గడ్డిలో యుండ రోహన్ వాలా (అమృతసరము) కాపురస్తుడగు ఒక సిక్కును తుపాకితో కాల్చి చంపిరి. డిసెంబరు 4 తేదీన మహమ్మదీయులు బారోవాల్ గ్రామమునకు చెందిన పశువుల కాపరులపై తుపాకులు కాల్చిరి. డిసెంబరు 4, 5 తేదీలలో డోకేగ్రామమునకు చెందిన పశువుల కాపరులపై రుపాకులు కాల్చిరి. డిసెంబరు 5 తేదీన ముస్లిములు భానాఖురదీ గ్రామ కాపురస్తుడగు ఒక సిక్కును బలవంతముగా తీసికొని పోయిరి.

డిసెంబరు 6 తేదీ ప్రకటన యిట్లున్నది: అమృతసరము జిల్లాలో డిసెంబరు 1 తేదీన, మహమ్మదీయులు కాల్సా గ్రామమునకు చెందిన పశువుల కాపరులపై దాడిచేసి మూడు పశువులను తీసికొనిపోయిరి. డిసెంబరు 2 తేదీన, డాకో గ్రామస్థులు ఒక బావి త్రవ్వుచుండగా పాకిస్థాన్ పోలీసులు వారిని వశపరుచుకొనిరి. కాని మన పోలీసులు పోరాటము జరిగిన మీదట వారిని విడిపించిరి. డిసెంబరు 4 తేదీన 8 వేల ముస్లిములకుపైగా గూర్గాను నుండి పాకిస్థానకు పైలుయాద బైలుదేరివెళ్లిరి. రెండు ముస్లిమ్ కిరణాగాతలు రైళ్లు అమృతసర్‌గుండా పాకిస్థాను వెళ్లెను. రాష్ట్రము నందలి తక్కిన భాగములు శాంతముగా నున్నవి.

అ. ప్రె.

భారత ప్రజల ఆరోగ్య సమస్య

'భోర్ కమిటీ సూచనలు అమలు జరగాలి'

డా॥ బి. సి. రాయ్ విజ్ఞప్తి

కలకత్తా, డిసెంబరు 7: గత సాయంత్రం బెంగాలు రాష్ట్ర వైద్యసంఘము యొక్క అష్టమ సమావేశంలో ఉపన్యసిస్తూ, ప్రజారోగ్యం విషయంలో భోర్ కమిటీవారు చేసిన సిఫార్సులను ప్రభుత్వం దీక్షతో వెన్వెంటనే అమలు జరపాలని డా॥ బి. సి. రాయ్‌గారు హృదయపూర్వకంగా విజ్ఞాపన చేశారు. డా॥ రాయ్‌గారు భోర్ కమిటీలో సభ్యుడుగా పనిచేశారు. రాయ్‌గారి ఉపన్యాస సారాంశం ఇది:— "సాలీనా జనాభాలో ప్రతిమనిషికీ వైద్య సౌకర్యాల నిమిత్తం తొమ్మిది పది రూపాయలదాకా ఖర్చు పెట్టాలని భోర్ కమిటీ సూచించింది. ప్రస్తుతంతలకు సాలీనా అయిదు ఆరుఆణాల కంటె ఎక్కువ ఖర్చు చేయబడడం లేదు. అమెరికాలో ప్రజారోగ్యపు పద్ధుకింద తలకు 85 రూ. దాకాను ఇంగ్లాండులో 58 రూ. వరకూ వ్యయం చేయబడుతున్నది. కాని ఇంత పెద్ద వ్యయప్రమాణాన్ని మనం ఇప్పుడప్పుడే అందుకోలేము. ఈ ఖర్చును, అంచెలు అంచెలుగా మనం పెంచుకుంటూ పోవలసివుంటుంది. రెండుమూడు ఏళ్లలో తలకు సాలీనా సగటున రూపాయి అయినా వెచ్చించేస్థితికి రావాలి. ప్రస్తుతం భారత దేశంలో 47 వేల 5 వందల మంది వైద్యులు మాత్రమే ఉన్నారు.

మన అవసరాలు పూర్తిగా తీరాలంటే కనీసం ఇంతకు అయిదురెట్లయినా వైద్యులు కావాలి. ఇక నర్సులసంఖ్యకూడా ఇపుడున్న 7,550 నుంచి 6,80,000 కు పెరగాలి. దేశంలో 5 వేలమంది మంత్రసానులు ఉన్నారు; కాని 1,12,000 మంది మనకు అవసరం. దాదాపు 28 ఏళ్లలో రష్యా తనవైద్యుల సంఖ్యను ఏడు ఎనిమిదిరెట్లు పెంచుకోగలిగింది. ఈ అసాధ్యాన్ని మనంకూడా సాధించాలి. ఇండియాకు మలేరియావల్ల రూ 150 కోట్లు నష్టం వచ్చిందని అంచనా వేయబడింది. ఆరోగ్యానికి పెట్టిన పెట్టుబడిమీద లాభాలు రావనుకోడం భ్రమ. ఇంతవడిగా ఇంత పెద్దలాభాలు దోచుకోడానికి వీలైన పరిశ్రమ మరొకటి ప్రభుత్వానికి దొరకదు." పాశ్చాత్య దేశాలలోవలెనే ఇండియాలో కూడా వ్యాధి భీమాపద్ధతి ఏర్పాటుచేయాలనీ, ఇవ్వగల వారిమీద ఆరోగ్యపుపన్ను విధించి ఇందుకు కావలసిన ధనం సంపాదించ వచ్చుననీ, డాక్టరు రాయ్ సూచించాడు.

సింధు ప్రభుత్వ దుర్భర విధానం

పత్రికా సంపాదకుడు ఇల్లు ఖాళీచేయాలని ఉత్తర్వు

బొంబాయి, డిసెంబరు 6: పత్రికాస్వాతంత్ర్యాన్ని అపహరిస్తూ రాష్ట్ర ప్రభుత్వం అమలుపరచిన దుర్భర నిర్బంధాల కారణంగానే కోటంరాజు పున్నయ్యగారు 'సింధు అబ్జర్వర్' పత్రికా సంపాదకత్వాన్ని వదలవలసివచ్చింది. రాష్ట్ర ప్రభుత్వం ఇంతటితో పూరుకొనక ప్రస్తుతం ఈ పత్రిక సంపాదకుడుగా పని చేస్తున్న పతీగారి ఇంటిని స్వాధీనపరచుకోదలచిన ఈ తర్వులు జారీచేసింది. పతీగారు ఈ ఇంట్లో ఇప్పటికి పదేళ్లనుంచి వుంటున్నారు. 'సింధు అబ్జర్వర్' పత్రిక నేటికి తీర్పులు, సంపాదకీయవ్యాసాలు లేకుండానే వెలువడుతున్నది.

(ఇండియా ప్రెస్ సర్వీస్)

సింధురాష్ట్రంలో పసిపిల్లల అపహరణ

["ఆంధ్రపత్రిక" విలేఖరి]

కరాచీ, డిసెంబరు 6: ఇటీవల సింధు రాష్ట్రంలో అల్పసంఖ్యాక వర్గాలకు చెందిన బాలబాలికాపహరణ విస్తారంగా ప్రారంభమైంది. నారాయణదాస్ అనే అతడి ఇద్దరు పిల్లలను ఎవరో అపాంతం ఎత్తుకు పోయినట్లు ఈరోజే తెలియవచ్చింది. ఓడల రాకపోకల విషయమై తెలుసుకుందామనేఉద్దేశంతో నారాయణదాస్‌గారు, నాలుగేళ్లు, ఆరేళ్ల వయస్సుగల ఇద్దరు పిల్లలను కారులో కూర్చోపెట్టి, స్టీమ్ నేవిగేషన్ కంపెనీ ఆఫీసులోకి వెళ్లారు. తిరిగి వచ్చి చూసేసరికి ఇద్దరు పిల్లలూ మాయమైనారు. గత వారంలో ఇలాంటివే ఇంకా మూడు విషాదసంఘటనలు జరిగినవి.

అల్లాడి కృష్ణస్వామి అయ్యగారు

మద్రాసు, డిసెంబరు 7: భారత రాజ్యాంగ విధానమును వ్రాయుట కేర్పడుపబడిన ప్రవీణుల సంఘసభలో పాల్గొన్న శ్రీ అల్లాడి కృష్ణస్వామి అయ్యగారు రేపు విమానమలో మద్రాసునుండి ఢిల్లీకి బయలుదేరి వెళ్లెదరు.

అ. ప్రె.

భారత దేశ నూతన రాజ్యాంగం

మరో పక్షంరోజుల్లో సిద్ధమౌతుంది

["ఆంధ్రపత్రిక" విలేఖరి]

న్యూఢిల్లీ, డిసెంబరు 7: భారతదేశ నూతన రాజ్యాంగం మరో రెండు వారాల్లో సిద్ధమౌతుంది. ఈ నెల 25 వ తేదీ నాటికి రాజ్యాంగరచనా కార్యక్రమం యావత్తు పూర్తి అవుతుందనీ, నూతన రాజ్యాంగం అప్పటికి తయారై పోతుందనీ రూఢిగా తెలుస్తున్నది. రాజ్యాంగపరిషత్తు ఏప్రిల్ మాసంలో సమావేశమవుతుంది. ఈ సమావేశం దాదాపు 3 మాసాలు జరుగుతుంది. అధినివేశ శాసనసభ బడ్జెట్ సమావేశం జనవరి 3 వ వారంలో ప్రారంభమై మార్చి ఆఖరు వరకూ జరుగుతుంది. ఇప్పటి సమావేశం 12 వ తేదీతో ముగుస్తుంది.

"జాతీయ చిత్రకళా మందిరం వుండాలి"

డా॥ శ్యామప్రసాద్ ముఖర్జీ ప్రకటన

న్యూఢిల్లీ, డిసెంబరు 7: 'భారతదేశము నందలి వివిధ భాగములనుండియు, విదేశములనుండియు చిత్రకళోపాసకులను ఆకర్షించు జాతీయ చిత్రకళా మందిరమొకటి మన కత్యవసరము' అని ఇండియా ప్రభుత్వ పరిశ్రమల సప్లయిల శాఖసభ్యుడు డా॥ శ్యామప్రసాద ముఖర్జీగారు గోపాలదాస్‌గారి చిత్రముల ప్రదర్శనమును ప్రారంభించుచు చెప్పిరి. గోపాల్‌దాసుగారు రచించిన 150 చిత్రములను యిచ్చట ప్రదర్శించిరి.

వైజ్ఞానిక బంధములద్వారానే యితర దేశములతో సంబంధములు యిప్పటికంటె యెక్కువ అనుకూలముగా నుండునని, చిత్రకళామందిరములు మున్నగునవి యిప్పటికంటె యెక్కువ అనుకూలభావమును కలిగించునని డా॥ ముఖర్జీగారనిరి. 'మన పాఠశాలల, విశ్వవిద్యాలయముల పాఠ్యక్రమములో చిత్రకళ ముఖ్యస్థానము నలంకరింపవలెను. ఇట్లు జరిగినప్పుడే మనయువకులు భారత చిత్రకళ, శిల్పముయొక్క ఉత్తమ సంప్రదాయములను అలవరచుకొనగలరు. ప్రపంచ నాగరికతలో భారత చిత్రకళ ఉన్నతస్థానము నధిష్ఠించియుండెను. చిత్రకళను అభివృద్ధిచేసిన అనేక సంప్రదాయములు మనకుండెను. మనము చేయగలిగియుండిన పనిని ప్రపంచము తెలిసికొనవలసియున్నది. మనది కేవలము అనుకరణ మాత్రమే కాకుండెను. నూతనమైన దానిని మనము ప్రపంచమునకు ప్రసాదింపబ్రయత్నించియుంటిమి.' అని డా॥ ముఖర్జీగారు చెప్పిరి.

(అ. ప్రె.)

పాకిస్థాన్ అధినివేశ మంత్రివర్గ విస్తరణ

ఇద్దరు కొత్తమంత్రులను నియమించే నిర్ణయం

["ఆంధ్రపత్రిక" విలేఖరి]

కరాచీ, డిసెంబరు 6: పాకిస్థాన్ అధినివేశమంత్రుల సంఖ్యను ఏడునుంచి తొమ్మిదికి పెంచడానికి తుదినిర్ణయం జరిగింది. ఈ రెండు కొత్తస్థానాలలో ఎవరిని నియమించాలనే సమస్య ఇంకా తేలలేదు. క్రిస్మస్‌పండుగ లోపుగానే ఇద్దరు కొత్తమంత్రులు ప్రమాణవచనాన్ని స్వీకరిస్తారని చెప్పవచ్చు. ప్రధాని లియాకత్ అలీఖాన్‌గారు రక్షణశాఖను మరొకరికి వదలి వేస్తారని కూడా రూఢిగా తెలుస్తున్నది.

సింధులో కాంగ్రెస్ ప్రముఖుల అరెస్టు

["ఆంధ్రపత్రిక" విలేఖరి]

కరాచీ, డిసెంబరు 6: రాష్ట్రంలోని వివిధ భాగాలలో ఇటీవల కొంతమంది కాంగ్రెస్ నాయకులను, కాంగ్రెస్ ప్రచారకులను రాష్ట్రప్రభుత్వం వరసబెట్టి అరెస్టు చేస్తున్నది. మీర్పూర్‌ఖాస్ నివాసీలయిన సుప్రసిద్ధ కాంగ్రెస్‌నాయకుడు డా॥ వతన్మల్‌గారిని ఈ మధ్య నే పోలీసులు అరెస్టుచేశారు. అల్పసంఖ్యాకులు సింధురాష్ట్రం వదలిపోవాలని ప్రచారం చేస్తున్నారనే నేరారోపణపై వీరి అరెస్టుజరుగుతున్నది.

సప్లిమెంటరీ గ్రాంట్లు

మద్రాసు కౌన్సిల్‌లో చర్చ

చెన్నపురి, డిసెంబరు 8: మద్రాసు లెజిస్లేటివ్ కౌన్సిల్‌లో నేడు ప్రశ్నోత్తరాల అనంతరం సప్లిమెంటరీ గ్రాంటులపై చర్చ జరిగినది.

శ్రీ ఆర్. సూర్యనారాయణరావుగారు సప్లిమెంటరీ డిమాండ్లను శాసనసభలోకి తెచ్చుపద్ధతి బాగున్నదనిరి.

రాష్ట్రఎక్సైజ్ శాఖలో అనవసరంగా అధికవ్యయం మద్యనిషేధోద్యోగులపై పెట్టబడుచున్నదనిరి. అధికాహారోత్పత్తి ఉద్యమం క్రింద రాయలసీమలో ఖర్చు బాగా స్వల్పంగా ఉన్నదనిరి. ప్రత్యేక సాయుధ పోలీసుదళాల ఏర్పాటు ఆగస్టు 15 తరవాత వెంటనే చేయవలసినదనిరి. క్వీన్‌మేరీస్ కాలేజీలో సంస్కృతబోధప్రవేశపెట్టవలెనని సూచించిరి. విద్యామంత్రియొక్క ప్రాతిపదిక విద్యావిధానానికి ప్రస్తుత ప్రాథమిక విద్యావిధానానికి భేదములేవో తెలియగోరినారు. యుద్ధానంతర విద్యా పునర్నిర్మాణ సంఘం అన్ని విధానాలను పరిశీలించి ప్రస్తుత ప్రాథమిక విధానాన్ని ఎక్కువ మార్చ నవసరం లేదని సూచించిందని నివేదించినది. పల్లెప్రాంతాల నీటిసరఫరా నిమిత్తం నిధి నేర్పరచినట్లే పల్లెప్రాంతాల రోడ్లనిర్మాణానికికూడా నిధినేర్పరచవలెనని సూర్యనారాయణ రావుగారు సూచించిరి.

ట్రాక్టర్లు మొదలైనవి అనేకం కొనుచున్నట్లు గత మార్చి సప్లిమెంటరీ బడ్జెట్‌లో సూచించబడింది. అవేమైనవో తెలిపి నప్పుడుగాని తిరిగి 40 ట్రాక్టర్లు మొదలైనవానిని కొనుటకు ధనం అడుగుట ఉచితం గాదనిరి.

డా॥ వి. కె. జాన్‌గారు గ్రేజరీ పెంచి నందా మంత్రులు వచ్చి కూర్చుండుట కన్నులపండువుగా నున్నదనిరి. ప్రభుత్వ ముఖ్యభక్తులవారికి ఆయుధములు ఇవ్వవలెననిరి. మూమూళ్లను నివారించలేకపోవుట అన్యాయమనిరి. గ్రామములకు నీటివసతుల పెంచవలెననిరి. మద్యనిషేధము చక్కగా అమలుజరుపవలెనన్న, తాటి, కొబ్బరిచెట్ల నరికివెయ్యవలెననిరి.

అధ్యక్షులు:- మలబారు విషయము ఏమందురు?

డా॥ జాన్:- పరిహారమివ్వవచ్చును. చిన్నచెట్లను ఉంచవచ్చుననిరి. మలబారులో ఇరిగేషనుకు తగువసతులు చెయ్యనందుకు విచారమును వెలిబుచ్చిరి. పోనీ తినండి ఇవ్వకున్ననూ, ఆసుపత్రులనైన కట్టించుట సుగుణమనిరి.

ఎన్. రంగారెడ్డిగారు సప్లిమెంటరీ గ్రాంటులు తెచ్చినందుకు ప్రభుత్వము నభినందించిరి. మద్యనిషేధచట్టము శాంతిభద్రతల అమలునందునూ ప్రజాసహకారము ఇంకా హెచ్చుగా అవసరమనిరి. ప్రభుత్వోద్యోగులే ఇంకనూ త్రాగుడు కదలలేని పరిస్థితిలో ఉండుట శోచనీయమనిరి. కల్లునిచ్చు చెట్లను నరికివేసిన ఈ చెడుగు పోవునేమో అని డా॥ జాన్ గారితో ఏకీభవించుచున్నామనిరి.

గౌ॥ గోపాలరెడ్డి:- అమిత ఉత్సాహముకూడదు (నవ్వు).

రంగారెడ్డిగారు శాంతిభద్రతల నెలకోల్పుటకు స్పెషల్ పోలీసును నిర్మించినందుకు అభినందించి ప్రజలకు ఆయుధముల నిరిగా నివ్వవలెనని అర్థించిరి. కడపలో కళాశాలను ప్రారంభింతుమోయుగిండీనుంచి ఇంజనీరింగు కళాశాలను అనంతపురమునకు మార్చుదుమని విద్యామంత్రి హామీనిచ్చునందుకు తమ సంతోషమును వెల్లడించిరి.

ఎన్. బి. ఆదిత్యన్‌గారు వ్యవసాయాభివృద్ధికి కంట్రాక్టర్లను ప్రభుత్వముకొనుట వ్యవసాయ రంగమున నూత్నకోదయమునకు ప్రారంభమని ఆశించుచున్నామనిరి. స్పెషల్ పోలీసు యూనిట్లను ప్రభుత్వము స్థాపించుటకు బాగున్నదనుచూ, విద్రోహుల కిందు తావివ్వరాదనియు, ఆజాద్ హిందు ఫౌజ్ వారికి ప్రథమస్థానము నిచ్చుట ధర్మమనిరి.

ఆత్మకూరి గోవిందాచారిగారు మాట్లాడప్రారంభించునరికి డా॥ సుబ్బరాయన్‌గారు సభకుపచ్చిరి. [అప్పుడే డా॥రాజన్‌గారు కనుకుతీసి లేచిరి.]

మంత్రిగారు నిద్రపోవచ్చునా అని అధ్యక్షులు అసెంబ్లీ సభానాయకులైన డా॥ సుబ్బరాయన్‌గారిని సభ్యులు నవ్వుచుండ అడిగిరి. ఈవిషయమై అధికారము పూర్తిగా అధ్యక్షులకే వదలుచున్నామని డా॥ సుబ్బరాయన్‌గారనిరి.

ఆత్మకూరి గోవిందాచారిగారు సమగ్రలస డి.ఐ.జి. లు ఉండగా పరాయివాణ్ణి ఐ. జి. గా నియమించుట అన్యాయమనియు, స్పెషల్‌యూనిట్లలో అటువంటిది జరుగరాదనిరి. కాజేపల్లిగూడెం, పిప్పర, మారుటేరుప్రాంతముల ఎలెక్ట్రిక్ స్తంభములు అట్లే ఉన్నవనియు పని జరుగుట లేదనియు చెప్పిరి.

గౌ॥ గోపాలరెడ్డి: ఆ స్తంభములుగూడా లాగివేయవచ్చును (నవ్వు). అధికారాలను తరచు మార్చుట గర్హ్యమనియు ఏలూరులో ఇద్దరు డి. ఎం. ఒ. లు ఒక్కసెలతో మారిపోవుటకు కారణమేమని ప్రశ్నించిరి. కాంగ్రెసువారిపై కాల్పులు చేసినవారికి, లాఠీలు ఉపయోగించినవారికి ప్రమోషన్లు ఇవ్వండనిరి.

మహమ్మద్ ఇబ్రాహీంగారు ఆర్థికశాఖకు సలహా నిచ్చుటకు స్థాయీ సంఘము నొకదానిని నియమించవలెననిరి. సాగుకాని భూముల సర్వేచేసి సాగు వృద్ధి చెయ్యవలెననిరి. స్పెషల్ పోలీసుయూనిట్లవల్ల శాంతి యెంతవరకు నిలచినదీ చెప్పవలె ననిరి. శోధనలవల్ల ప్రయోజన మేమి కలిగిన దనియు, ఒక్క ఆయుధముగూడా దొరకలేదనియు చెప్పిరి. ముస్లింలలో భీతిమటుకు ప్రబలిన దనిరి. ముస్లిం ఉద్యోగుల నెందుకు మార్చవలెననిరి. [ఇది అప్రస్తుతమని డా॥ సుబ్బరాయన్ గారనిరి.] ప్రయివేటు పైన్యము రాష్ట్రీయ స్వయంసేవక సంఘం వ్యాప్తి జరుగుచున్నదని దాని నాపుటకు ఏమి చేసిరనిరి. తాటిచెట్ల నెక్కుట నిషేధించిరనిరి.

అధ్యక్షులు: అది ఎక్కడ జరిగినది?

తాటిచెట్ల నెక్కుటగాక గీత నిషేధింపబడినదని గౌరవసభ్యుడు సవరించుకొనెను. మద్యనిషేధము జయప్రదమవ వలెననీ ఆశించిరి.

రామపాద సాగరమునకు లక్ష్యైగా మంజూరు చేసిరనియు కొద్దిరోజుల క్రితమే స్పెషల్ ఇంజనీరుగారు చక్కని ఉపన్యాసము చేసిరనియు, ఎక్కడా కనీవినని ఇంజనీరింగు సమస్యలు ఎదుర్కొనవలసివచ్చునని హెచ్చరించిరనియు, అందువల్ల పూర్తి పరిశోధన చేసినగాని ఈ ప్రాజెక్టు పూనుకొనరాదనిరి.

శ్రీ ముత్తురంగ మొదల్యారు: స్పెషల్ యూనిట్ల నిర్మించుట నెదిర్చిరి. ఎక్స్‌సర్వీసు వాళ్లకే గాక.

నారాయణస్వామి నాయుడుగారు: జెయిలుకు వెళ్లివచ్చిన వాళ్లను గూడా (నవ్వు) ఆజాద్ హింద్ ఫౌజ్ వారిని చేర్చుకొనవలెనని ముత్తురంగంగారు సూచించిరి.

శ్రీ మోతే నారాయణరావుగారు మాట్లాడుచూ జెయిలుకు వెళ్లి తిరిగివచ్చిన వారిలో విశ్వాసము పోయినదని పోలీసు రిక్రూట్‌మెంటు సందర్భమున నారాయణస్వామిగారికి సమాధానముగా చెప్పినందుకు విచారించిరి. దేశమునకు అస్థి చర్మముల నప్పచెప్పిన కాంగ్రెసువారిని తప్పక తీసుకొన్నచో లంచగొండి తనమును నిర్మూలించ వచ్చుననిరి. కల్లు అంగళ్ళను పికెటు చేసిన కాంగ్రెసువారికి నిషేధ విధులను వప్పజెప్ప వలెననిరి. అంతేగాని త్రాగుబోతులకు వప్పజెప్ప రాదనిరి. ప్రాతిపదిక విద్య విరివిగా వ్యాప్తి చెయ్యవలెననియు, ప్రభుత్వము వారి మంద గమనము గర్హ్యమనియు తెలిపిరి.

డాక్టరు లక్ష్మణస్వామి మొదల్యారుగారు రిక్రూట్‌మెంటులో 'రిక్షణ' ఉన్నవారిని తీసుకొనుట ముఖ్యమనిరి. ఒక్క జాతి అని మనము చెప్పకొనుచూ ఒక్క జాతివారిని ఎందుకు మినహాయించవలెననిరి. ఈ సందర్భమున లోకోత్తరపురుషుడు మహాత్ముడు అనుడినమూ చేయుచున్న ఘోషను గమనించవలె ననిరి. మన మేక జాతి అని వ్యవహరించనిచో మన దేశము అధోగతికి పోవుననిరి. యుద్ధంకిల్లి తిరివచ్చినవారిని ఎక్కిరించుట తగదనియు, వారి అపూర్వ, అప్రతిమానసేవల మరువరాదనిరి. మనము కోరిన స్వాతంత్ర్యము రాలేదనియు, స్వాతంత్ర్యాభాసము మనచేజిక్కినదనియు తెలుపుచూ ఆజాద్ హింద్ ఫౌజువారే కాశ్మీరుపై వచ్చిన దుండగీళ్ల బలపరచుటలేదా అని అడిగిరి. ప్రభుత్వోద్యోగుల 'అశిక్షణ'ను అంతే మొంచించవలెననిరి. లేనిచో ఫ్రాన్సుకుపట్టినగతే మనకు పట్టుననిరి.

అంతటితో సభవారు కలహారములు చేసిరి.

నెహ్రూ ప్రభృతుల లాహోర్ ప్రయాణం

న్యూఢిల్లీ, డిసెంబరు 8: ఇండియా ప్రధాని నెహ్రూ, రక్షణశాఖా మంత్రి బలదేవ్ సింగ్‌గారినీ, ప్రత్యేకశాఖ ఏదీలేని మంత్రి గోపాల స్వామి అయ్యంగారిని వెంటబెట్టు

ధాన్యం ధరల హెచ్చింపు

మద్రాస్ ప్రభుత్వ ప్రకటన

మదరాసు, డిశంబరు 8: మద్రాసుప్రభుత్వంవారు ఈ క్రింది విధంగా ప్రకటిస్తున్నారు:

1947-48 సంవత్సరానికి ధాన్యానికి సరళమైన ధరలు నిర్ణయించాలని ప్రభుత్వంవారు ఆలోచించారు. ఈ విషయమై వారిద్వారకు వచ్చిన రాయబారాల వివరాలనూ, ఉత్పత్తిదారులకు ఎక్కువధరరావాలన్నే విషయాలను దృష్టిలో పెట్టుకుని వారికి క్రిందినిర్ణయాలకు వచ్చారు.

(1) అదనపుపంట జిల్లాలనుండి బయటికి అదనపు, తరుగు జిల్లాలలో ఒకప్రాంతంనుండి మరొకప్రాంతానికీ, ఎగుమతి అయే ధాన్యానికీ, బియ్యానికీ టోకు ధరలను పెంచటానికి ప్రభుత్వం నిర్ణయించుకున్నది. బియ్యానికి ఇంపీరియల్ మణుకు 1 కి 2 రూపాయలు పెంచబడ్డది. దీనిని బట్టి ధాన్యానికి 1-6-0 సుమారు అవుతుంది. ఈ ధరలలో రైలుచార్జీలు చేర్చబడలేదు.

(2) ధాన్యం ఇదివరకు వలె 4 రకాలవారీగా వుండక రెండురకాలు కిందనే విభజించబడుతుంది. ఇదివరకు 1 వ రకంతో 'స్పెషల్' రకం కలిసి ఇప్పటి మొదటిరకం అవుతుంది. ఇదివరకు 2, 3 రకాలు కలిసి ఇప్పటి 2 వ రకం అవుతుంది. ఇదివరకు 1, 2 రకాలకు వున్న ధరలే ఈ కొత్త రకాలకు అన్వయిస్తాయి. అంతరకాలకు కొత్త నిర్ణయాన్ని పట్టి ప్రస్తుత పెరుగుదల కూడా వాటికి అన్వయిస్తుంది.

(3) గ్రామాల్లోకి వెళ్లి సేకరించే ధాన్యాలధర హోల్‌సేల్. వీటిపై పట్టును పట్ట ప్రభుత్వం నిర్ణయించింది. ఈ చేట్ల వివరాలు, అదనపు జిల్లాలకు సంబంధించినవి, కింద పట్టికలో చూపబడ్డవి.

(4) అన్నిరకాల మెట్టధాన్యాలకూ (మిలెట్స్) మణుకు 1 కి 1-0-0 పెంచటానికి ప్రభుత్వం నిశ్చయించింది. ఈ ధరల వివరాలు తరవాత ప్రకటించబడతవి.

(5) తమ అదనపు పంటను వ్యవసాయదార్లు, ధాన్యరూపంలోకానీ లేక బియ్యం రూపంలోకానీ, తమ ఇష్టంవచ్చినట్లు ఇవ్వవచ్చును. అయితే బియ్యపు రూపంలో ఇచ్చేవారు టన్నుకన్నా తక్కువ ఇచ్చేందుకు వీలులేదు.

(6) 1947 నవంబర్ 1 వ తేదీనుండి డిశంబర్ 6 వ తేదీవరకూ (రెండు తేదీలూ చెల్లగలవు) ధాన్యాన్ని కానీ, బియ్యాన్ని కానీ ప్రభుత్వానికి ఇచ్చిన వ్యవసాయదార్లకు అక్టోబర్లో అమ్మిన్లో వున్న రేటు ప్రకారమే బోనసు ఇస్తారు. అంటే ధాన్యానికి మణుకు 1 కి 1-0-0 చొప్పున అన్నమాట. ఈ బోనసు లో సగం డబ్బు రూపంగానూ, మిగిలిన సగం ఎరువుల రూపంగానూ 1948 మార్చి 31 తేదీతరవాత ఇస్తారు.

ఈకింద సూచింపబడ్డ పట్టికలో ఇంపీరియల్ మణుకు ధరలు సూచించబడ్డవి. ఎఫ్. ఒ. ఆర్. ధరలు అంటే, రైలు చార్జీలు చేర్చని హోల్‌సేల్ ధరలన్నమాట.

మొదటిరకం

జిల్లా	ఎఫ్.ఒ.ఆర్. బియ్యం	ఎక్స్-మిల్ బియ్యం	గ్రామంలో ధాన్యం	ఎఫ్.ఒ.ఆర్. ధాన్యం	ఎక్స్-మిల్ ధాన్యం
తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, కృష్ణ, గుంటూరు, నెల్లూరు	11-1-0	11-0-0	7-1-11	8-0-5	7-15-8
తంజావూరు	11-4-3	11-3-3	6-13-3	7-11-11	7-10-11
దక్షిణార్కాట్	11-4-3	11-3-3	6-13-11	7-10-8	7-9-11
తిరుచినాపల్లి	11-8-3	11-7-3	7-0-0	7-15-0	7-14-0

రెండవరకం

జిల్లా	ఎఫ్.ఒ.ఆర్. బియ్యం	ఎక్స్-మిల్ బియ్యం	గ్రామంలో ధాన్యం	ఎఫ్.ఒ.ఆర్. ధాన్యం	ఎక్స్-మిల్ ధాన్యం
తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, కృష్ణ, గుంటూరు, నెల్లూరు	10-7-0	10-6-0	6-10-8	79--1	7-8-4
తంజావూరు	10-10-3	10-9-3	6-6-5	7-4-11	7-3-11
దక్షిణ ఆర్కాట్	10-10-3	10-9-6	6-7-1	7-3-9	7-3-0
తిరుచినాపల్లి	10-14-3	10-13-3	6-9-1	7-7-11	7-6-11

కాశ్మీర్ మహిళలకు సైనికశిక్షణ

[1-వ పేజీ తరువాయి]

ఏర్పాటుచేయబడింది. స్త్రీలకు ఆయుధప్రయోగంలో ఇంత సహజదాక్షిణ్యం ఉంటుందని తాను ఊహించలేదని కిరికి శిక్షణ ఇస్తున్న అధ్యాపకుడు గయు. పి. ఐ. విలేఖరితో అన్నాడు. ఈ మహిళాదళం యొక్క కార్యనిర్వాహకవర్గంలోని సభ్యురాండ్రు అందరూ కాశ్మీరీ గొల్లపడుచులు. స్వచ్ఛందసేవికలను ఎంచుకోడంలో అధికారులకు యీ కార్యనిర్వాహకవర్గం తోడ్పడుతుంది. 14 ఏళ్ల బాలిక ఒకత్తె స్వచ్ఛందసేవికగా చేరడానికి దరఖాస్తు పెట్టుకొన్నది. పిల్ల మరీ లేతవయస్సులో ఉన్నదని చెప్పి కార్యవర్గంవారు ఆమె దరఖాస్తును తోసివేశారు. కాని తాను ఏమైనాసరే ఇంటికి తిరిగివెళ్లనని పటాలంలో చేర్చుకొని తనకు సైనికశిక్షణ ఇవ్వవలసిందనీ, ఆపిల్ల గట్టి పట్టుదల పట్టేసరికి కార్యవర్గం చివరికి అనుమతించక తప్పింది కాదు.

షేక్ అబ్దుల్లా జన్మదినోత్సవం

శ్రీనగర్, డిసెంబరు 7: కాశ్మీర్‌లో అంతటా గత శుక్రవారం నాడు షేక్ మహమ్మద్ అబ్దుల్లా జన్మదినోత్సవం జైత్రయాత్రగా జరుపబడింది. రాజధాని పతాకలతో, కన్నుల పండుగగా అలంకరించబడింది. "ప్రభుత్వాధినేత చిరంజీవి యవుగాక!" "షేర్-ఇ-కాశ్మీర్ జిందాబాద్" ఇత్యాది ఆశీస్సులను శుభాకాంక్షలను పతాకలభినాదాలు లిఖించి పట్టణమంతటా ప్రేలాడదీయబడ్డాయి. నగరంలో అపూర్వమైన ఆనందోత్సాహాలు వెల్లివిరిసినవి.

శ్రీనగర్‌లో మంచు ప్రారంభం

శ్రీనగర్, డిసెంబరు 7: శ్రీనగర్‌లో మొన్నటినుంచి ముసురు పట్టివుంది. నిన్న మధ్యాహ్నం వాన ఆగిపోగానే, మంచుకురవడం ప్రారంభించింది. కాని వ్యాపారమూ, స్వచ్ఛందసేవకుల కార్యకలాపాలూ యథాప్రకారం సాగిపోతున్నవి.

రాంధిజీ ఉద్బోధ

(1 వ పేజీ తరువాయి)

అపహృతులైన స్త్రీలు స్వగృహాలకు మరలి రావడానికి ఇష్టపడడం లేదని అంటున్నారు. వారు మతం మార్చుకొని కొత్త వారిని మారుమనుము చేసుకుంటున్నారని కూడా వదంతులు వేస్తున్నారు. కాని ఇవన్నీ నీచవార్తలని నా నమ్మకం. ఇటువంటి చెల్లిళ్లను, మతాంతరీకరణలను ఏ ప్రభుత్వమూ గుర్తించ కూడదు. దొంగిలించుకొని పోవడిన ప్రతి స్త్రీని ఎవరి వారికి వారివారిని అప్పగించి వేయడం ఉభయ ప్రభుత్వాల విధ్యుక్త ధర్మం. అపహృతులైన స్త్రీలను వారి స్వకుటుంబాలు ఆదరణతో ఎప్పటివలె స్వీకరించి గౌరవంగా చూడాలి. దుష్టుల చేతులలో పడ్డారని చెప్పి వారిని బలిచేయడం తమ ధర్మంకాని రాక్షసకార్యమే అవుతుంది.

ఈ 25 వేలమంది స్త్రీలను అపహరించుకొని పోవడానికి కనీసం 25 వేల మంది పురుషులైనా చేయిచేసుకొని ఉండాలికదా. ఈ 25 వేలమంది పురుషులూ పట్టి గూండాలేనా? వారిని గూండాలు అనడం భావ్యంకాదని నా అభిప్రాయం. వారూ సాధారణ ప్రజానీకంకంటే వారే. కాని తరుణికావేశంలో నిలుకుతప్పి, ఔచిత్యం తెలియకుండా ప్రవర్తించారు. తమ్ముతాము అగౌరవ పరుచుకున్నారు. అపహృత స్త్రీలను వారివారి స్వకుటుంబాలు ఆదరణతో ఎప్పటివలె గౌరవంగా చూడాలి. ముందు, ప్రజాభిప్రాయాన్ని ఇందుకు సుముఖంగా తిప్పకోవాలి. స్త్రీలను చెరవిడిపించడానికి ఉభయప్రభుత్వాలు తమ సర్వస్వమూ ధారపోయాలి. ఇతర వ్యక్తుల రక్షణకు యీ సంస్థల రక్షణకూ సహకారాన్ని ప్రభుత్వం అవసరమైతే పొందవచ్చును. కాని ఇంత గురుతరకార్యభారాన్ని వ్యక్తిగతంగా పైచేటసంస్థలు నిర్వహించడం అసంభవం. ఇది ఎవరికైనా సాధ్యపడితే ఉభయపక్షాల ప్రభుత్వాలకే సాధ్యపడాలి."

అధినివేశ మంత్రుల జీతభత్యాలు

కాంగ్రెస్‌పక్ష తీర్మానం

న్యూఢిల్లీ, డిసెంబరు 7: ఈరోజు సాయంత్రం అధినివేశ శాసనసభ్య కాంగ్రెసుపక్ష సమావేశం పండిట్ నెహ్రూ అధ్యక్షతను జరిగింది. ప్రధాని తన జమ్మూ పర్యటనమును గురించి సభ్యులకు ఉపన్యసించారు. కాశ్మీరు స్థితిగతులకు సంగ్రహంగా నివేదించారు.

అధినివేశమంత్రుల జీతాలు మాసానికి 3000 రూపాయి లుండాలనీ, ఆదాయపు పన్ను వారే చెల్లించుకోవాలనీ, పన్ను లేక మాసానికి 500 రూపాయలు అలవెన్సు ఉచితగృహం ఒకటి ఉండాలనీ కాంగ్రెస్‌పక్షం తీర్మానించింది.

కంట్రోలును తొలగించడంవల్ల చక్కెర ధరలు విపరీతంగా పెరిగిపోవడం సభ్యులకు చాలా ఆందోళన కలిగించింది. ఈ సందర్భంలో ఆహారశాఖా మంత్రిని కలుసుకొని విషయాన్ని చర్చించేందుకు ఒక ఉపసంఘాన్ని నియమించారు.

ప్రభుత్వం ప్రతిపాదింపదలచిన వివిధ బిల్లులను ముందుగా కాంగ్రెస్ పక్షానికి నివేదించడం అవసరం అనికూడా తీర్మానించడమైనది.

శ్రీమతి విజయలక్ష్మి పండిట్ ఐక్యరాజ్య సమితిలో భారత రాయబారవర్గ కార్యకరాపం గురించి, తానింతవరకూ మాస్కోలో చేసిన పనినిగురించి ఉపన్యసించింది.

ఎన్. జి. ఓ. ల సమ్మె

డిసెంబరు 15 నుంచి ప్రారంభించడానికి తీర్మానం

చెన్నపట్నం, డిసెంబరు 8: సెక్రటేరియట్ ఆసోసియేషనుకు, ఎన్. జి. ఓ. ల సంఘమునకు అభిప్రాయభేదము వచ్చినది. మద్రాసు రాష్ట్రీయ ఎన్. జి. ఓ. ల ప్రత్యేక సమావేశం నిన్నను తిరువళ్లిక్కేణి రామానుజజూటంలో జరిగినది. జిల్లాల నుంచి ప్రతినిధులువచ్చిరి. ప్రభుత్వము వారి ప్రకటన తృప్తికరముగా లేనందున డిసెంబరు 15 వ తేదీ నుంచి సమ్మెచేయుటకు అధికసంఖ్యాకులు తీర్మానించిరి.

ప్రభుత్వపరిపాలనా యంత్రము పడిపోకుండా ప్రభుత్వముతో రాయబారములు సాగించుటకు రామకృష్ణులాల్, జెడ్డీ, దేవరాజన్, కె. ఏ. మీనన్‌గారలు గల ఒక రాయబారసంఘమునియమింపబడెను.

సామ మార్గము, రాయబారములవల్ల ప్రయోజనము లేకపోయినది గనుక ఇది తప్పలేదని ఎన్. జి. ఓ. ల సంఘ అధ్యక్షుడు జగదీశ అయ్యరుగారు వివరించిరి. ప్రభుత్వముయొక్క తమభక్తితాత్పర్యముల నెంతమాత్రమూ మొక్కవోనియ్యమనియు, తమశక్తి గడువకుండుటవల్లనే ఈ సమ్మె మార్గము నవలంబించక రప్పటలేదని సభ్యులు చెప్పిరి. తుదివరకూ రాజీకి ప్రయత్నింతురు.

రాజగారి ప్రకటన

(1 వ పేజీ తరువాయి)

కార్యక్రమానికీ, పారిశ్రామికాభివృద్ధికీ, అవసరమయిన యంత్రసామగ్రి మొదలయినవి తెప్పించుకొన వీలులేకపోతున్నది. అందుచేత ఆహార సేకరణ బాధ్యతలను ప్రధానంగా రాష్ట్ర ప్రభుత్వాల మీదకు వదిలివేసి, విదేశీనిలవఖనంతో ప్రధాన యంత్రసామగ్రి మొదలైనవి తెప్పించుకోవాలని ఇండియాప్రభుత్వం ఉద్దేశించింది. కంట్రోలుపద్ధతిలో వున్నలోపాలూ, దేశంలో ప్రబలివున్న లంచగొండితనం, అనేనీ మొదలైనవి నాకు తెలియకపోలేదు. అవి నీతిని రూపుమాపి, కంట్రోలు తొలగించినప్పుడు ధరలు పెరిగిపోకుండా సర్దుబాటుగా వుండేటు చేయటంలో ప్రజా ప్రభుత్వానికి తోడ్పడాలి.

రాష్ట్రంలో మోటారు పరిశ్రమ

మదరాష్ట్రంలో మోటారుకార్ల పరిశ్రమను స్థాపించాలని రాష్ట్రప్రభుత్వం పథకం వేసుకున్నది. దాని ప్రకారం, అయిదేళ్లకల్లా సరికొత్తరకపు కార్లూ, భాగాలూ తయారుకావలవు. అప్పుడు రాష్ట్రంలోని బస్సుసర్వీసు లన్నిటిని జాతీయం చేసేందుకు వీలవుతుంది. చెన్నపట్టణంలోని బస్సుసర్వీసు లన్నిటినీ మూడు నెలలలోగా జాతీయం చేస్తాను."

మాజీసైనికులవసతి విషయమై ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలనువివరిస్తూ, వారిలో చాలామందికి లారీ సర్వీసులు పెట్టుకునే నిమిత్తం, ప్రభుత్వం లారీలను ఇచ్చిందని ఆయన తెలియచేశాడు.

భారతజాతీయ ట్రేడ్‌యూనియను కాంగ్రెసు

బొంబాయి, డిసెంబరు 7: భారతజాతీయ ట్రేడ్ యూనియను కాంగ్రెస్ ప్రథమ సమావేశము బొంబాయిలో 1948 సం॥ము జనవరి 25, 26, తేదీలలో జరుగును. (అ. ప్రె.)

చక్కెర కంట్రోలు రద్దు

(7 వ కాలం తరువాయి)

నోటీసులు కేంద్రప్రభుత్వానికి అందచేయాలని అన్ని ఫ్యాక్టరీలకూ ఇందుమూలంగా ఉత్తరువు చేయబడ్డది. ప్రభుత్వం వాటి విషయమై నిర్ణయించేవరకూ ఫ్యాక్టరీల వారే ఆ నిలవలను జాగ్రత్తపరచాలి. ఈ ఉత్తరువుకు ముందు షుగర్ కంట్రోలరు, రాష్ట్ర ప్రభుత్వాలూ చేసిన ఉత్తరువులు కానీ, సరుకు కొనుగోలు, అమ్మకాల విషయమై నిర్ణయించుకొన్న కంట్రాక్టులు ఎగ్రిమెంట్లు కానీ, ఈ ఉత్తరువును బాధించవు. డిశంబర్ 8 వ తేదీనుండి ఈ ఉత్తరువు అమల్లోకి వస్తుంది.

సంయుక్త రాష్ట్రాలు, బీహార్‌లలో తయారయిన పంచదారకు మణుకు 1 కి రు. 35-7-0 గరిష్టధర అని ఆ ప్రభుత్వాలు నిర్ణయిస్తూ ప్రకటించినవి. సంయుక్త రాష్ట్రాల ఫ్యాక్టరీ నిలవలను ప్రభుత్వం వశం చేసుకొని షుగర్ సిండికేట్ ద్వారా ఆ గరిష్ట ధరలకు మించకుండా అమ్మిస్తుంది. కంట్రోలు తీసివేయగానే ధరలు పెరగక తప్పదు కాబట్టి (వచ్చే పంట పంచదారకు) రైతుకూ, ప్రజానీకానికీ, కార్మికులకూ కూడా లాభంగా వుండేందుకు పం॥రా॥ ప్రభుత్వం ఈకింది నిర్ణయాలకువచ్చింది.

(1) చెరుకు మణుకు 1 కి 2-0-0 చొ॥న ఫ్యాక్టరీలవారు కొనాలి.

(2) ప్రతిమణుకు చెరుకు 'కీపన్ను (సెస్) మూడుఅణాలు పెంచుతారు. ఇది ప్రభుత్వ రెవిన్యూకి వెళ్లి ప్రజలకు ఉపయోగిస్తుంది.

(3) పంచదారమిల్లు కార్మికుల జీతం నెలకు 45-0-0 గా నిర్ణయించబడ్డది.

గోర్వాలా విమర్శ

"పంచదార కంట్రోలు పోవటంవల్ల ఈఏడు రాబోయేపంటతో తయారయిన ఉత్పత్తికే, సామాన్యప్రజలు దాదాపు 25 కోట్లు రూపాయలు ఎక్కువ ఇచ్చుకోవలసివస్తుంది. ఈ 25 కోట్లూ ఒక్కమిల్లు యజమానులకే పోయవలసి వస్తుంది. ఇక మిగిలిన కమిషన్ ఏజంట్లూ, వ్యాపారస్థులూ, మొదలైనవారికి ఇవ్వవలసింది వేరే ఉంటుంది. కంట్రోలు రద్దుచేయటంవల్ల సామాన్యప్రజలకు నష్టం కలగనున్నదని పైవిషయము ఋజువుచేయగా, అది మిల్లు యజమానులకు లాభకరమనేందుకు, మిల్లులషేర్లధరవిపరీతంగా పెరిగిపోవటం తెలియచేస్తున్నది" అని మొన్నటివరకూ ధరల నిర్ణయ సంఘాధ్యక్షుడుగా వున్న ఎ. డి. గోర్‌వాలాగారు తీవ్రంగా వ్యాఖ్యానించారు.

"ఇంతవరకూ ఫ్యాక్టరీల్లో అమ్మకం ధర బెంగాల్ మణుకు 1 కి 20-14-0 వున్నది. బొంబాయి పంచదార వర్తకుల సంఘాధ్యక్షుడు, మిల్లులవారు రెండింతలు ధర అడుగుతున్నారని తెలియచేశాడు. ఇండియన్ షుగర్ సిండికేట్‌వారు మణుకు 35 రూపాయలకు అమ్ముకున్నారు. వారి దగ్గర 9 లక్షల బస్తాల సరుకు వున్నది. దానిమీద వారికి 3 కోట్ల 19 లక్షలయినా వస్తుంది. అసలు ధర కొన్నికోట్ల 50 రూపాయలు కూడా వున్నదని తెలుస్తున్నది. 41-0 0 కు మించలేదని సిండికేట్ అన్నది. ఏమైనప్పటికీ ప్రస్తుతం నిలవవున్న సరుకుమీద సిండికేట్ ధర ప్రకారమే 3 కోట్ల 19 లక్షలు లాభం, మిల్లు యజమానులకు వస్తుంది. మధ్యదళారుల సంగతి వేరే ఇది పాత సరుకు సంగతి

వచ్చేపంట ఉత్పత్తి 9 లేక 10 లక్షల టన్నులు వుంటుందని తెలుస్తున్నది. ఆహారధాన్యాలే ఎక్కువ ముఖ్యంగనుక విదేశీపంచదారల దిగుమతులు ఉండనే వేస్తవచ్చును. అప్పుడు స్థానిక ఉత్పత్తిదారులు ఇష్టం వచ్చినట్లు ఆడగలరు. దీనికి ఉదాహరణగా ఒక పెద్ద పంచదార కంపెనీ షేర్లధర 100 కి 30 వంతులు పెరిగింది.

వచ్చే ఏటి పంటలో పైలెక్క ననుసరించిచూస్తే అచ్చిగా మిల్లు యజమానులకే 23 లేక 24½ కోట్ల రూపాయల ఎక్కువ లాభం వస్తుందని తేలుతున్నది. ఈ కంట్రోలు తొలగింపువల్ల వచ్చేలిమిత పరిణామాలు ఈ వివరాలనుచూస్తే తప్పకుండా బయటపడగలవు." అని ఆయన విమర్శించాడు.

అరబ్బుల యుద్ధసన్నాహాలు

(1-వ పేజీ తరువాయి)

పాలస్తీనాలో ఉన్న యూదులు 17-25 సంవత్సరాలమధ్య వయస్కులు యావన్మంది తమతమపేర్లను యూదు సైనిక కార్యాలయాలకు తెలియచేయాలని యూదుసంఘం ఆదేశించింది. ఈ విధంగా 70,000 మంది గల యూదుసైన్యం తయారగు కాగలదని విషయజ్ఞులు అంటున్నారు. యూదు విప్లవవాదుల సంఘంవారు పాలస్తీనాలోని అరబ్బు దుండగుల కేంద్రాలపైనా, వారికి మద్దతుగా ఉంటున్న బ్రిటిషువారి కేంద్రాలపైనా దాడులు ప్రారంభింప బోతున్నామని ఒక హెచ్చరిక చేశారు.

ఆదివారం ఉదయం టెల్-అవీవ్-జాఫాపరిసరాలపై యూదులకూ అరబ్బులకూ సాయుధసంఘర్షణ జరిగింది.

కాశ్మీర్‌లో మన సేనల గస్తీ చర్యల తీవ్రత

శత్రుస్థావరాల విధ్వంసం

న్యూఢిల్లీ, డిశంబరు 7: "అఖ్‌నూర్ ప్రాంతంలో మనసైన్యాలు గస్తీ చర్యలను తీవ్రతరం చేసినవి. అఖ్‌నూర్‌కు పడమరగా వున్న ధన్‌చక్ ఛదానాలలో మన గస్తీదళాలు శత్రువుల దళాన్నెదుర్కొని తరిమివేసినవి. ఊరీలో వెయ్యిమంది దుండగీళ్లు సమీకరించటానికి ప్రయత్నం చేస్తుండగా మన ఫిరంగులు వారిని కాల్చి చెదరగొట్టినవి. అఖ్‌నూర్ ప్రాంతంలో ఒంటెలమీద దోపిడిధనాన్ని తీసుకుని వెడుతున్న దుండగీళ్లపై మనవిమానాలు తీవ్రదాడి చేసినవి." అని ఇండియా రక్షణమంత్రి కార్యాలయం ఈవేళ ప్రకటించింది.

త్వరలో పెద్దయుద్ధం

• జమ్మూ, డిశంబరు 7: ప్రస్తుతం యుద్ధచర్యలు కొంచం మందగించటంవల్ల ఇరుపక్షాలకూ ఊపిరి సలుపుకొని పరిస్థితిని పర్యాలోకన చేసుకొనే అవకాశం దొరికింది. జమ్మూ రాష్ట్రంలో జరగబోతున్న పెద్దయుద్ధానికి ఇద్దరూ సైన్యాలను సమీకరిస్తున్నట్లు తెలుస్తున్నది. జేవ్ ఒటాలా ప్రాంతంలో చొరపడ ప్రయత్నిస్తున్న దుండగీళ్లను మన సైనికులు తరిమికొట్టారు.

ఝూంగార్, నౌషేరా ప్రాంతాల్లో దుండగీళ్లు తిరుగుతున్నట్లు తెలిసింది. జాంగార్‌కు దక్షిణాన ఖంబాలో సమీకరించాలని చూస్తున్న ఇంకొక విద్రోహిదళాన్ని, మన ఫిరంగులు తరిమివేసినవి. ఊరీ, పూంచ్ ప్రాంతాల్లోకూడా శత్రువుల సమీకరణ యత్నాలు భగ్నంచేయబడ్డవి.

కాశ్మీర్ ప్రభుత్వనాయకుడు షేక్ అబ్దుల్లా ఉధామ్‌పూర్ జిల్లాలో రెండు రోజులు పర్యటన చేసేందుకు ఈ వేళ బయలుదేరాడు. ఉధామ్‌పూర్ నుంచి ఆయన శ్రీనగర్‌కు వెడతాడు.

దుండగీళ్ల సేనాని గుట్టు

శ్రీనగర్, డిశంబర్ 7: దుండగీళ్ల సేనాని అని పేరు పొందిన 'గాన్‌తరిక్', పాకిస్థాన్ సైన్యానికి చెందిన బ్రిగేడీర్ అయూబ్‌ఖాన్ అని ఇండియన్ సైన్యానికి చెందిన గూఢచారిదళంవారు కనిపెట్టకలిగారు. అయూబ్‌ఖాన్ బ్రిటన్లోని కాండ్‌హర్స్టు మిలిటరీ కాలేజీలో శిక్షణ పొంది; సరిహద్దు రాష్ట్రంలో చాలా కాలం పనిచేశాడు. పర్వతప్రాంత యుద్ధములో ఇతడు నేర్పరి. పాకిస్థాన్ సంబంధం బయటపడుకుండన్న ఉద్దేశంతో ఇతడు 'గాన్‌తరిక్' అని పేరు పెట్టుకున్నాడు. బ్రిటిషు విలేఖరులు ఇస్లింగ్టోల్బ్ లేక బ్రిటిషు ఉద్యోగి అనుకున్నారు

ప్రధాని నెహ్రూ సమీక్ష

న్యూఢిల్లీ, డిశంబర్ 7: కేంద్ర శాసనసభలోని కాంగ్రెసు పార్టీ సభ్యుల సమావేశంలో ప్రధాని నెహ్రూ ఈ వేళ సాయంత్రం కాశ్మీరు పరిస్థితిని సమీక్షచేశారు. ఆయన ఈ క్రిందివిధంగా తెలియచేశాడు:

"కాశ్మీర్లో యుద్ధపరిస్థితి మనకే అనుకూలంగా వున్నది. మంచువల్ల దుర్గమంగా వుండే కొద్ది ప్రాంతాలలో తప్ప మిగిలిన సంస్థానంలో ఎక్కడా శత్రువులు నిలవకుండా మనం తరిమివేశాము. ఆ ప్రాంతాల్లో మాత్రం తిరిగీ వేసంగి వచ్చేవరకూ సైనికచర్యలు సాగవు. కనుక, అక్కడ దుండగీళ్లు అంతవరకూ నిలవకలరు. కాశ్మీరుకూ, ఇండియాకు విమానాల ప్రయాణాలు కూడా సాగుతూవుండటం 10 రోజుల తరవాత కష్టం అవుతుంది." యు. ప్రె.

మద్రాసు రేడియో

బుధవారం, డిసెంబరు 10

మద్రాసు 2: ఉదయం 7-0 స్వాగతం. 7-10 తెలుగులో వార్తలు. 7-20 రికార్డులు. 7-30 వేదూరి నరసింహారావు వీణ. 8-0 ఇంగ్లీషులో వార్తలు. 8-15 రికార్డులు 8-30 కె. ఆర్. చంద్ర 9-0 ముగింపు.

మధ్యాహ్నం: 12-30 తమిళ కార్యక్రమాలు. 1-30 ఇంగ్లీషులో వార్తలు. 1-40 రికార్డులు. 2-0 గోటువాద్యం. 2-5 తెలుగులో వార్తలు. 2-10 గోటువాద్యం 2-15 హైస్కూళ్లకు యాచమనాయకుడు నాటిక. పాఠశాల దినచర్య 2-45 రికార్డులు. 3-0 ముగింపు.

సాయంకాలం: 4-0 స్త్రీలకు (ఇంగ్లీష్) 4-30 రికార్డులు 5-0 ముగింపు.

సాయంకాలం: 5-30 యం. యస్. రామచంద్రరావు 6-0 ఇంగ్లీషులో వార్తలు. 6-10 స్థానిక ప్రకటనలు. 6-20 మళయాళంలో వార్తలు. 6-30 గ్రామస్థులకు ప్రభుత్వ సహకారశాఖ. రామాయణంనుండి పద్యపఠన. 7-15 తెలుగులో వార్తలు. 7-30 మీరాసాహెబ్ గానం. 7-45 తమిళ ప్రసంగం. 8-0 స్వప్నసుందరి సంగీతనాటిక. 9-0 ఇంగ్లీషులో వార్తలు. 9-15 ప్రజారోగ్య ప్రచారం — డా॥ ఆర్. అనంతం పిళ్లగారితో సంభాషణ. 9-30 రేపటి విశేషాలు. (మదరాసు 1 లో వి. బి. సి. వార్తలు.) 9-40 వేణువు, ముఖవీణ, క్లారియోనెట్ 10-0 రికార్డులు. 10-30 ముగింపు.

మద్రాస్ కౌన్సిల్

ప్రధాని తమిళ సమాధానాలు: అధ్యక్షుని సూచన

చెన్నపురి, డిసెంబరు 8: మద్రాసు లెజిస్లేటివ్ కౌన్సిల్‌లో నేడు పసుమర్తి వీరభద్రస్వామిగారి ప్రశ్నకు ప్రధాని రామస్వామిరెడ్డిగారు తమిళంలో సమాధానమిచ్చినందువల్ల తెలుగుసభ్యులకు చిక్కువచ్చింది. అందువల్ల ప్రధాని తమిళంలో సమాధానము లిచ్చుచోవాని ఇంగ్లీషు అనువాదాలు సభ్యులకు సమావేశానికి ముందు లిఖితపూర్వకంగా అందచేయవలసిందని అధ్యక్షులు రామకృష్ణరాజుగారు సూచించినారు. ఇట్టి చిక్కున్నచో కౌన్సిల్ అధ్యక్షులు ఒక అనువాదకుని ఏర్పాటు చేసుకొనవచ్చునని ప్రధాని సూచించిరి. డా॥ రాజన్‌గారు సమాధానములకు ముందుగా సభ్యులకు అందచేయుట ఆచారంకాదనీ చిక్కు ప్రశ్నల అవసరమే అప్పుడుండదనీ చెప్పిరి. బహుభాషలకు చెందినవారు సభలో వుండుటవల్ల అనువాదకుల సేర్పాటు చేసుకొనుటే మంచిదనిరి.

అవసరమన్నచో కౌన్సిల్ కార్యదర్శి తమిళసమాధానాలను ఇంగ్లీషులో చదువవచ్చునని అవినాశలింగంచెట్టిగారు సూచించిరి. ప్రధానికి తెలుగుకూడా బాగావచ్చుననీ, అందువల్ల వారు తెలుగులోకూడా సమాధానములివ్వవచ్చుననీ డా॥ జాన్ సూచించిరి. తమకు తెలుగు అంత బాగారాదని ప్రధానిచెప్పిరి. ప్రధాని మాతృభాష తెలుగే అయిన ప్పటికి, వారి దక్షిణాది తెలుగు ఉత్తరాది తెలుగువారికి అసలు అర్థమేకాదని డా॥ రాజన్ చెప్పిరి. అవినాశలింగంచెట్టిగారి సూచన అంగీకారమని అధ్యక్షులు రామకృష్ణరాజుగారు తెలియచేసిరి.

ఆంధ్ర పేపర్ మిల్స్

ఆంధ్ర పేపర్ మిల్స్‌కు సంబంధించిన ప్రశ్నసందర్భంలో పారిశ్రామికశాఖామంత్రి సీతారామరెడ్డిగారు ఆంధ్రపేపర్‌మిల్స్‌ను ప్రభుత్వం స్వాధీనపర్చుకొని నడుపుటకు తగు శాసనం చెయ్యాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు తెలిపిరి.

చెన్నరాష్ట్రంలో కాగితాల మిల్లు ఇదొక్కటేనని పసుమర్తి వీరభద్రస్వామిగారి ప్రశ్నకు సమాధాన మిచ్చిరి. చెన్నరాష్ట్రానికి 1947 జనవరి 1 మొదలు సెప్టెంబరు 30 వరకూ ఇతరరాష్ట్రాలనుంచి రు. 30,66,560 విలువగల కాగితం, విదేశాలనుంచి రు. 97,35,794 విలువగల కాగితం దిగుమతైనది. ప్రభుత్వం స్వయంగా ఇతర మిల్లులు స్థాపించదలచలేదు. ప్రభుత్వపు చేకాగితపరిశ్రమల్లో గత నాలుగు సంవత్సరాలలో రు 1,20,940 విలువగల 87½ టన్నుల కాగితం, అట్టలు తయారైనవి. ఇతర చేకాగిత పరిశ్రమలు దాదాపు 80 టన్నులు తయారుచేసినవి. చేకాగితం ఉత్పత్తిని ప్రోత్సహించుటకు ప్రభుత్వం ప్రదర్శనాలను యేర్పాటుచేసింది. బెజవాడ, గాజులపల్లెలలో పరిశ్రమలను స్థాపించి శిక్షణ నిచ్చుచున్నది. పైళ్లలో శిక్షణ నిచ్చుచున్నది. ఉపాధ్యాయులకు చేకాగిత పరిశ్రమలో శిక్షణ నిచ్చుటకు రాజమండ్రి, బెజవాడ, కడప, చెన్నపట్నం, తంజావూరు, మధురలలో కేంద్రాలు స్థాపించింది. కొత్తగా ఒక కాగితపు మిల్లును స్థాపించుటకు అనుమతి నివ్వవలసిందని ఒకరి దరఖాస్తు పై భారత ప్రభుత్వమునకు సూచన చేసింది.

శ్రీ పసుమర్తి వీరభద్ర స్వామిగారి ప్రశ్నకు ప్రధాని తమిళంలో సమాధానమిచ్చుచూ ఏ పిర్కా కేంద్రంలో ఎంతెంత ఖర్చు పెట్టబడిందీ, ఎంత ఖద్దరు ఉత్పత్తి అయినదీ తెలిపిరి. ఖాదీ స్కీము తృప్తిగా నడుచు చున్నచో ప్రభుత్వం విచారించి రాష్ట్రం అంతటా ప్రవేశపెట్టు విషయమై ఆలోచించ గలదనిరి.

బోయిలర్లకు లైసెన్సు విధించు విషయమై చీఫ్ ఇంజనీరు నివేదికకోసం ప్రభుత్వం నిరీక్షిస్తున్నదనీ, ఆ పైన భారతప్రభుత్వం అభిప్రాయం తెలుసుకొనవలసి ఉండుననీ పసుమర్తి వీరభద్రస్వామిగారికి మంత్రి సీతారామరెడ్డిగారు చెప్పినారు.

మధ్యనిషేధం అమలులోఉన్న ప్రాంతాలలో డిస్టిలర్లకు పవర్ ఆల్కహాల్ తయారుచేయుటకు ఉపయోగించుటకు వీలున్నదని మంత్రి జేనియల్ థామస్ వీరభద్రస్వామిగారిక

శావలెను

మైసర్సు నేషనల్ న్యూట్రిషెంట్సు లిమిటెడ్ (పీకాండ్ పైటామిల్క్ తయారుచేయువారు) తాలూకు కొన్ని పరీక్షలుచేసిన షేర్లను అమ్ముటకు పలుకుబడి గలవారినుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. కంపెనీకి ఆర్థికరీ షేర్లమీద 20%, డెఫర్డుషేర్లమీద 100%, ప్రిఫరెన్సు షేర్లమీద 7½% వంతున డివిడెండు చెల్లింపబడియున్నది. వివరములకు: మేనేజింగు ఏజంట్లు: 12, చౌరింగిస్క్వేర్-కలకత్తా.

శావలెను

రాయల్ ఇండియన్ నేవీలో
ఆర్టిఫిసర్ అప్రెంటిసులు

ఆర్. ఐ. ఎన్. లో ఆర్టిఫిసర్ అప్రెంటిసుల సెలెక్షనుకు పోటీపరీక్ష బెంగుళూరులో హెడ్‌క్వార్టర్సు రెక్రూటింగు ఆఫీసువద్దను, కోయంబత్తూరులో అసిస్టెంటు రెక్రూటింగు ఆఫీసువద్దను, 22-12-47 సోమవారము జరుగును.

ఎస్.ఎస్.ఎల్.సి. ప్యాసయి, 17 ఏండ్లలోపు వయస్సుగలిగి మంచి శరీరదార్ఢ్యత వున్నవారు, బెంగుళూరు, కోయంబత్తూరు, మద్రాసు, తిరుచునాపల్లియందలి వారికి సమీపమునగల రిక్రూటింగుఆఫీసుకు దరఖాస్తు పెట్టుకొనవచ్చును.

ప్రకటన

తూర్పుగోదావరి జిల్లా బోర్డు సెకండరీ స్కూళ్లలో ఫిజికల్ ట్రేయినింగు యిన్‌స్ట్రక్టరు (Physical Training Instructor) గా పనిచేయుటకు అర్హులగు ఉపాధ్యాయులు కావలెను. దరఖాస్తులు 20-12-1947 లోపున, తూర్పుగోదావరి జిల్లా బోర్డు స్పెషల్ ఆఫీసరుగారి ఆఫీసుకు చేరవలెను.

(సం) కె. రామశాస్త్రి,
For Special Officer
District Board, E. G Cocanada.

నోటీసు

బెంగాల్ నాగపూర్ రైల్వే
ప్రయాణపు రుసుములు, గుడ్సు, బొగ్గు ఛార్జీలలో 1948 సంవత్సరం జనవరి 1 వ తేదినుండి మార్పులు

1947 వ సంవత్సరం నవంబరు 20 వ తేదీన కాన్‌స్టిట్యుయెంట్ అసెంబ్లీలో రైల్వే బడ్జెట్ ప్రవేశపెట్టిన సందర్భమున గౌరవనీయులైన రవాణాల మంత్రిగారి ఉపన్యాసము ననుసరించి, దిగువ చూపిన యీగైల్వే యొక్క 1947 సంవత్సరపు స్పెషల్ ఫారిన్ రేట్ సర్క్యులర్లలో చేర్పులు, రుసుముల మార్పుల వివరములు ప్రకటింపబడియున్నవి

	ప్రతి 1 కి ధర
ప్రయాణీకుల రుసుములు	నెం. 5-C 6 అణాలు.
గుడ్సుచేర్పులు	నెం. 5-D 8 అణాలు.
బొగ్గుచేర్పులు	నెం. 5-E 8 అణాలు.

పైన తెలిపిన ధరలకు దిగువ సంతకము దారు ఆఫీసులోను, కలకత్తాలోని ఎన్ప్లనేడ్ మాన్షన్సు బుకింగ్ ఆఫీసులోను ప్రతులు కోరకమను.

స్టేషన్ మాస్టర్లనుండి వివరములు గూడ లభించును.

కమర్షియల్ ట్రాఫిక్ మానేజరు.

చేతితో పనిచేయు పోర్టబుల్ పంపులు

క్రొత్తవి, వాడనివి, బ్రిటిష్ రకము, డబుల్ ఆక్టింగ్, సింగిల్ సిలిండర్, పాజిటివ్ ఆక్షన్ పంపులు, టిప్టన్‌లోని లీ హాల్ అండ్ కంపెనీ లిమిటెడ్‌వారివి, వెంటనే డెలివరీకి దొరకును. రోటరీ - ఎక్సెంట్రిక్ టిల్లింగ్ యూనిట్లు వెంటనే డెలివరీకి దొరకును. వివరములకు:

British & Eastern Engineering Co
Khaleeli Mansions, Mount Road,
Madras2, [Grams : " Briteast "

కాఫీ హోటల్సుకు

శుభవార్త! వివరాలకు వెంటనేవ్రాయండి!
బాక్సు నెం. 4/102.
C/o ఆంధ్రపత్రిక, మదరాసు.

ఉబ్బసం మందు

ప్రాణదాతలేవలాబూతి (రజిస్టర్డు) 27-12-47 తేది పూర్తిమనారు ఒక హోలాడు తీసుకుంటే ఉబ్బసము పూర్తిగా పడుపవుతుంది. బాబులు యింగ్లీషులో వ్రాయాలి. SRI MAHATMA YOGESHWAR NATH BABA Ayurvedic Banaushdhi Bhandar P. O. Chitrakot. U. P

మదనకామేశ్వర లేహ్యం

ఇదిపేతాముడు, చిక్కాక, విస్తుపవ. శుక్లనష్టము అతిమూత్రము మొదలగువాటిని పుండించి, మలిచిలము మీర్యపుటుత్సవమును కలిగించుటలో అద్భుత మయినది 2 రత్తీల డబ్బా. 20 తులముల డబ్బి రు 2/- పోస్టేజి ప్రత్యేకము

పి. కె. ఏ. అండ్ కంపెనీ,
ఆయుర్వేదమహాజన, పెరిదేవి (నెల్లూరు జిల్లా.

వస్త్రములపై కంట్రోలు

రాష్ట్రీయ కమిషనరు వివరణ

బళ్లారి, నవంబరు 30: మదరాసు రాష్ట్రీయ టెక్సటైల్ కమీషనరైన శివానందంగారు నిన్నరాత్రి స్థానిక వస్త్ర వ్యాపారస్థుల సంఘ సమావేశంలో మాట్లాడుచు, యీ రాష్ట్రమునకు వచ్చెడి దిగుమతులలో ఎక్కువభాగం సున్నితమైన నమోనాగుడ్డలనే తెప్పించుటకు బొంబాయి టెక్సటైల్ కమీషనర్‌గారి ద్వారా ప్రయత్నింపబడు చున్నదనియు, యీ ప్రయత్నములు ఫలించినచో, మతకగుడ్డను రేమనింగు నుండి తొలగించి, మేలురకం గుడ్డకు మాత్రమే కంట్రోలు పెట్టబడునని యు వివరించిరి.

వస్త్రక సంఘం తరఫున శ్రీ గూనిపెట్టి సుబయ్యగారు, సంఘాధ్యక్షులు, ఒక విజ్ఞాపనపత్రమును సమర్పించిరి. ఇందులో ముతకగుడ్డను రేమనింగు నుండి ఎత్తివేయవలెననియు, ఇంకా ఎక్కువభాగం మేలురకం గుడ్డను దిగుమతి చేయవలెననియు, చేనేత వస్త్రముల ఎగుమతిని చేరువవున్న సంస్థానములకు పోవునట్లు ఏర్పాటు కావింపవలెననియు, చేనేత వస్త్రముల ధరలలో కంట్రోలు వచ్చిన తర్వాత ప్రతివారం ధరలు మారుచుండుటను అరికట్టవలెననియు కోరిరి.

ఈ విషయంలో త్వరలో నూతన విధానమును కనిపెట్టి, చేనేతగుడ్డల నిల్వను ఖర్చునటట్లు చేసెదమనియు, శివానందంగారు చెప్పిరి. రాయదుర్గంలో ఒక సంఘము నేర్పరచి, తద్వారముగా ఎగుమతి పర్మిట్లకు దరఖాస్తులను పెట్టుకొనవలెనని చేనేత వస్త్ర వ్యాపారస్థులకు హితవు చెప్పిరి.

చేనేత వస్త్రపురంగులు, నూలు, కూలి మున్నగునవి కంట్రోలు చేయబడినవి. కనుక, ధరలలో మార్పులుండవని తమ అభిప్రాయంగా శివానందంగారు చెప్పిరి.

(స్వ. వి.)

'క్రైస్తవులంతా కాంగ్రెసును అనుసరించాలి'

డా. టి. జియ్యరు దాసుగారి ఉపన్యాసం

నిడుబ్రోలు, డిసెంబరు 1: "స్వతంత్ర భారతదేశములో క్రైస్తవులుకూడ తమ హక్కులను సాధించుకొనుటకు కృషిచేయవలెను. ఇప్పటివరకు క్రైస్తవులకు ప్రత్యేకనియోజకవర్గములున్నాయి. నిమ్నజాతీయుల తరఫున ఇండియా ప్రభుత్వములోని ప్రతినిధులు సమిష్టినియోజకవర్గాలకు సమ్మతించారు. కాబట్టి యికముందు క్రైస్తవులంతా ఒకబలమైన రాజకీయసంస్థను అనుసరించవలెను. అట్టి బలమైన రాజకీయసంస్థ ఒక్క కాంగ్రెసుమాత్రమే. కాబట్టి ఆంధ్రరాష్ట్ర క్రైస్తవకాంగ్రెసునుఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ సంఘమునకు అనుబంధసంస్థగా నుర్తించవలసిందని రాష్ట్రకాంగ్రెస్ నాయకులను కోరవలెను. మతసామరస్యం, ఆర్థిక, సాంఘిక సమానత్వాలు, రాజకీయ హక్కులు సాధించుట మొదలగు ఉద్యోగములతో యీసంస్థ స్థాపింపబడినది." అని డా॥ టి. జియ్యరుదాసుగారు నిన్న బాపట్లలో జరిగిన ఆంధ్రరాష్ట్ర క్రైస్తవ కాంగ్రెస్ మహాసభను ప్రారంభిస్తూ ఉపన్యసించారు. శ్రీ జి. ఇస్రాయిల్‌గారు అధ్యక్షత వహించారు. ఆంధ్రరాష్ట్ర క్రైస్తవకాంగ్రెసును అనుబంధ సంస్థగా నుర్తించవలసిందని ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ సంఘమును కోరుతూ తీర్మానించారు. కొత్త సంవత్సరానికి అధ్యక్షుడుగా జి. ఇస్రాయిల్, కార్యదర్శిగా వై. రాజు, ఉపాధ్యక్షురాలుగా శ్రీమతి పి. ఎలిజబెత్తమ్మగార్లు ఎన్నికయారు.

కృష్ణాజిల్లా ప్రాథమికోపాధ్యాయ సంఘ కార్యవర్గ సమావేశము

మచిలీపట్నం, డిసెంబరు 2: కృష్ణాజిల్లా ప్రాథమికోపాధ్యాయ సంఘ కార్యవర్గ సమావేశము శ్రీ దోనేపూడి రామసుబ్బయ్యగారి అధ్యక్షతను మొన్న జరిగెను. కృష్ణాజిల్లా ప్రాథమికోపాధ్యాయ సంఘ కార్యదర్శిపై జిల్లా బోర్డు స్పెషలాఫీసరుగారు తీసుకొన్న చర్యను ఉపసంహరించుకొని, ఉపాధ్యాయుల సంఘాన్ని గుర్తించి, వారి న్యాయమైన కోర్కెలను నెరవేర్చవలసిందని తీర్మానించారు.

అత్తూరు రూనీ రేసు

తిరుపతి, డిసెంబరు 5: రేణిగుంట సమీపమునగల అత్తూరుగ్రామస్థులైన శ్రీ కలపాతి మునిరెడ్డిని, సెప్టెంబరు 22 వ తేదీ రాత్రి ఎవరో గాయపరిచినారు. అతడు తిరుపతి గవర్నమెంటు ఆస్పత్రిలో చికిత్సకు వచ్చి, రెండు దినములలో మరణించినాడు. ఈ సందర్భమున పోలీసువారు ఆ గ్రామమునకు బయలుదేరగా, మరి 6 గురినీ అరెస్టు చేసి, రిమాండులో వుంచి, 15 దినముల తర్వాత వదలివేశారు.

పోలీసువారు ఈ మధ్య మళ్ళీ పైళ్ళత్తులపై కేసు పెట్టివున్నారు. విచారణ జరుగుచున్నది. ఇంతవరకు, తిరుపతి సబ్ మాజిస్ట్రేటుగారు 5 సాక్షులను విచారించారు.

(స్వ. వి.)

రాయలసీమ కళాశాలలు

మదనపల్లి ప్రముఖుల చర్చ

మదనపల్లి, డిసెంబరు 1: స్థానిక కల్చరల్ క్లబ్ ఆధ్వర్యమున ఈ మధ్య రాయలసీమ కళాశాలలను ఆంధ్ర విశ్వవిద్యాలయములో చేర్చు విషయమై చర్చ జరిగింది. కాలేజి ప్రొఫెసర్ శ్రీ ఇ. ఎస్. సుబ్రహ్మణ్యంగారు మాట్లాడుతూ ఈ విషయమై ప్రభుత్వం రాయలసీమ ప్రజల శాసనసభా సభ్యుల స్థానికసంస్థల కాలేజి ప్రతినిధుల అభిప్రాయము తెలుసుకొని అమేరకు చేయవలెనన్నారు. రాయలసీమకు ప్రత్యేక విశ్వవిద్యాలయము యేర్పాటుచేయవలెననే ఆందోళనగూర్చి మాట్లాడుచూ, కారణములేకుండే, వృథాగా యూనివర్సిటీలు స్థాపించుటలో ప్రజలకు యేలాటిలాభము వుండదని చెప్పారు. క్రొత్తగా యూనివర్సిటీలు స్థాపించుటకు అరసరమేర్పడినయెడల, ప్రస్తుత విద్యావిధానాన్ని పూర్తిగా మార్చి జాతీయ విద్యకు పునాది వేయవలెననీ, అప్పుడే జాతీయ ప్రభుత్వము విరాళములు ఇవ్వాలనీ అన్నారు.

ప్రిన్సిపాల్ భగవత్ రాముగారు, మాట్లాడుతూ, రాయలసీమలోని కళాశాలలను ఆంధ్ర యూనివర్సిటీలో చేర్చు విషయమై మూడు అంశములు గమనింపవలసియున్నదన్నారు. ఇంగ్లీషు భాషనే జాతీయభాషగా వుంచవలెననుకొంటే మద్రాసు విశ్వవిద్యాలయములో నుండుటే శ్రేయస్కరము. ఆంధ్రరాష్ట్రసిద్ధి అయిన తర్వాత ఆంధ్రవిశ్వవిద్యాయములో తెలుగుభాష జాతీయభాషగా యేర్పాటుచేసినయెడల, రాయలసీమకళాశాలలు అన్నీ ఆంధ్ర విశ్వవిద్యాలయములో చేర్చవలెనన్నారు.

శ్రీ పి. నారాయణరెడ్డిగారు, ప్రత్యేక రాయలసీమ యూనివర్సిటీ యేర్పాటు అయ్యేవరకు రాయలసీమ కళాశాలలు మద్రాసు విశ్వవిద్యాలయములోనే వుండవలెనన్నారు. శ్రీ పి. రామయ్యచౌదరిగారు, రాయలసీమ కళాశాలలను తక్షణం ఆంధ్ర యూనివర్సిటీలో చేర్చే యేర్పాటులు చేయాలన్నారు.

చర్చ ప్రారంభముకాక మునుపు శ్రీ వి. వి. వేదాంతాచారియార్‌గారు, శ్రీ డాక్టర్ భోగరాజు పట్టాభిసీతారామయ్యగారి జన్మదినోత్సవముగూర్చి అభినందనములు తెలుపుచూ నొక తీర్మానము సభవారికి సమర్పించిరి.

రాయలసీమ కళాశాలలను ఆంధ్ర విశ్వవిద్యాలయములో చేర్చు విషయమై ప్రజాభిప్రాయము గైకొని అమేరకు జరుపవలెనని తీర్మానించుటతో సభ ముగిసినది.

(స్వ. వి)

'అధికాహారోత్పత్తికి పరిముట్లు అందించాలి'

కర్నూలుజిల్లా ధాన్యంఉత్పత్తిదార్ల మహాసభ తీర్మానాలు

కర్నూలు, డిసెంబరు 1: అధికాహారోత్పత్తి కొరకు వ్యవసాయ పరికరాలను విరివిగా సరఫరా చేయించాలని ప్రభుత్వాన్ని కోరుతూ నిన్న మద్దికెర గ్రామంలో జరిగిన యీ జిల్లా ధాన్యం ఉత్పత్తిదారుల మహాసభలో తీర్మానించారు. శ్రీ పి. కోటయ్య నాయుడుగారు అధ్యక్షత వహించారు. ప్రజాసామాన్యమునకు అవసరమగు వస్తువులపై కంట్రోలు తొలగించవలసిందనీ తుంగభద్ర ప్రాజెక్టును పూర్వపు ప్రణాళిక ప్రకారమే నిర్మించాలనీ, సంగమేశ్వరం, గండికోట, పెన్నారు ప్రాజెక్టుల నిర్మాణము వెంటనే ప్రారంభించాలనీ ప్రభుత్వమును కోరుతూ తీర్మానించారు. చెరువులను, బావులను మరమ్మతు చేయించాల్సిందనీ జిల్లా అంతటా రోడ్డు సౌకర్యాలు కలిగించాలనీ గ్రామ వైద్యశాలలు స్థాపించాలనీ తీర్మానాలు చేశారు. జిల్లాలో కళాశాలలు ఉన్నత పాఠశాలలు ఏర్పాటుచేసి ప్రభుత్వమే వాటిని నడిపించాలనీ కోరుతూ తీర్మానించారు. శ్రీ ఎం. తిమ్మారెడ్డిగారు, స్వాగతోపన్యాసం చేశారు. సరియగు సౌకర్యము కల్పించినచో రాళ్లసీమ అని చులకన చేయబడుతున్న రాయలసీమ రత్నాలసీమగా మారుతనీ కంట్రోలు రద్దు చేసి వ్యవసాయ పరికరాలను విరివిగా అందించి అధికాహారోత్పత్తికి పూనుకోవాలనీ అధ్యక్షుడు చెప్పెను.

బాపట్ల

బాపట్ల, డిసెంబరు 5: ఈ పట్టణములో ముసిలీలను రద్దు చేశామని పట్టణలీగు అధ్యక్షులు తెలియజేశారు. స్వ. వి.

తెనాలిముస్లిం సమావేశం

తెనాలి, డిసెంబరు 5: జాతీయ ముసిలీగు కార్యదర్శి అబుల్ సలాంసాహెబు, జిల్లా కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు గౌస్ షేక్ సాహెబ్‌గార్లు పాకిస్తాన్ అవతరణకల్ల దేశంలో ఏర్పడిన పరిస్థితులను గురించి నిన్న గాంధి ఇర్విన్ పార్కులో జరిగిన యీ పట్టణ ముస్లిం సభలో ఉపన్యసించారు. ఇండియన్ యూనియన్‌లోని ముస్లిములందరు కాంగ్రెస్‌లోచేరి కాంగ్రెసును బలపరచవలసిందని విజ్ఞప్తిచేశారు.

(స్వ. వి.)

"రాయలసీమ దుస్థితికి కారణం"

డా॥ చిలుకూరి నారాయణరావుగారి ప్రసంగం

గుంటూరు, డిసెంబరు 2: "రాయలసీమ దుస్థితికి బ్రిటిషువారే కారణం. శౌర్యగుణశాలైన రాయలసీమ ప్రజలను లొంగదీయుటకు ఆర్థికంగా, రాజకీయంగా రాయలసీమను అధోగతిపాలు చేశారు. రాయలసీమజిల్లాలలో సర్కారుఆంధ్రులు స్వాటనచేసి రాయలసీమ ప్రజల కష్టసుఖములు తెలుసుకొని, అన్నివిషయాలలో రాయలసీమవాసులకు సమానప్రతిపత్తినిచ్చి గౌరవించవలెను. అప్పుడే రాయలసీమ వాసులకు, సర్కారాంధ్రులకు ఉన్న భేదాభిప్రాయాలు తొలగుతాయి" అని స్థానిక హిందూకళాశాల విద్యార్థిసంఘ యాజమాన్యాన జరిగిన ఆంధ్రాభ్యుదయోత్సవాలలో డా॥ చిలుకూరి నారాయణరావుగారు 'ఆంధ్రరాష్ట్రం' అను విషయమును గురించి ఉపన్యసించుతూ చెప్పారు. సభకు శ్రీ జి. వి. పున్నయ్యశాస్త్రిగారు అధ్యక్షత వహించారు. ఆంధ్రరాష్ట్ర స్వరూపమును గురించి డా॥ మారెమండ రామారావుగారు ఉపన్యసించారు. రాయలసీమ వాసుల హక్కులను గౌరవించి ఆంధ్రరాష్ట్ర సత్వరస్థాపనకు కృషిచేయుదుమని పున్నయ్యశాస్త్రిగారు చెప్పారు. ఆంధ్రరాష్ట్రమును వెంటనే నిర్మించవలసిందని ఇండియాప్రభుత్వమును కోరుతూ తీర్మానించారు.

రాత్రి 'చాణక్య' అను నాటకము ప్రదర్శింపబడెను. (స్వ. వి.)

ఏపురుపాలెం గ్రామస్తుల ఆకలియాత్ర

బాపట్ల, డిసెంబరు 5: ఏపురుపాలెం గ్రామస్థులు సుమారు 500 మంది గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ గద్దంటి ఉమాకాంతదాసుగారి నాయకత్వాన బాపట్ల తాలూకా తాసిల్దారువద్దకు మొన్న వెళ్లి గ్రామంలో గతి నాలుగు మాసాలనుండి రేషన్ యిచ్చుటలేదనీ, వెంటనే రేషన్ సప్లయి చేయించవలసిందనీ, అట్లు కాని పక్షంలో యితర గ్రామాలనుండి బియ్యం తెచ్చుకొనుటకు పర్మిట్లు యిప్పించవలసిందనీ విన్నవించారు. తాసిల్దారు ప్రజల కోర్కెలను ప్రభుత్వానికి విన్నవించెదమని చెప్పారు. శ్రీ పుట్టా సుబ్బయ్య (ఎం. ఎల్. ఏ.) గారు కూడ తన సహాయం చేయుదుమని వాగ్దానం చేశారు.

(స్వ. వి.)

స్వర్ణముఖి, సదాశివపాదసాగరం ప్రాజెక్టులు

మదరాసు, డిసెంబరు 3: కాళహస్తి తాలూకా కాంగ్రెస్ సంఘ, కిసాన్ కాంగ్రెస్ సంఘ ప్రతినిధులు శ్రీ పి. సుబ్బరామదాస్ గారి నాయకత్వాన పల్లిక్‌పట్టు శాఖామంత్రిని దర్శించి స్వర్ణముఖి సదాశివపాదసాగర ప్రాజెక్టులను వెంటనే నిర్మించవలసిందని విన్నవించారు. త్వరలో ఏర్పాట్లు చేయుదుమని మంత్రిగారు చెప్పారు.

పెడనలో వైద్యశాల ఏర్పాటు

మచిలీపట్నం, డిసెంబరు 1: కృష్ణాజిల్లాబోర్డువారు పెడనలో నడుపుచున్న ఆయుర్వేద వైద్యశాలను అలోపతి వైద్యశాలగా మార్చుచేస్తూ ప్రభుత్వమువారు ఉత్తరువులు జారీచేశారు. పెడన పంచాయితీ బోర్డు అజమాయిషీకింద ఉన్న ఒక సత్రాన్ని వైద్యశాల వసతిగృహంగా ఏర్పాటుచేయవలసిందని పంచాయితీబోర్డు సభ్యులు అధ్యక్షునికోరారు. కాని అధ్యక్షుడు అందుకు అంగీకరించనట్లున్నూ, అందుమీద సత్రాన్ని వసతిగృహంగా ఏర్పాటుచేయవలసిందని ప్రభుత్వమునకు, కలెక్టరుగారికి, జిల్లా పంచాయతీఆఫీసరుగారికి నివేదికలర్పించినట్లున్నూ తెలిసింది. వసతిగృహము లేకపోయినచో వైద్యశాల యితరగ్రామానికి మార్చబడునని జిల్లాబోర్డు స్పెషలాఫీసరుగారు జిల్లామెడికల్ ఆఫీసరుగారికి తెలియజేశారు. (స్వ. వి.)

సభలు - సమావేశాలు

బెజవాడతాలూకా గ్రామోద్యోగుల సంఘమహాసభ యీ నెల 20 వ బెజవాడలో జరుగును. శ్రీ జి. సింహాద్రిగారు ప్రారంభిస్తారు.

ఆంధ్రరాష్ట్రహిందీమహాసభలు యీ నెల 26, 27 లలో చిత్తూరులో జరుగును. శ్రీ టంగుటూరి ప్రకాశంపంతులుగారు అధ్యక్షతవహిస్తారు. శ్రీ బి. రామకృష్ణరాజుగారు ప్రారంభిస్తారు.

రాజంపేట డిసిజన్ మహాజనసభ 1948 సం. జనవరి 4 వ బద్వేలులో జరుగును. శ్రీ బి. రామానందరెడ్డిగారు అధ్యక్షతవహిస్తారు. గౌ॥ పెద్ద. సీతారామరెడ్డిగారు ప్రారంభిస్తారు. శ్రీ కల్లూరి సుబ్బారావుగారు పతాకోత్సవం జరుపుతారు.

ఆంధ్రరాష్ట్రట్రేడ్ యూనియన్ కౌన్సిలు సమావేశము యీ నెల 13, 14 లలో ఏలూరులో జరుగును.

సంపాదకలేఖలు

"ఉద్యోగ విరమణ వయస్సు"

అయ్యా,

ప్రభుత్వ ఉద్యోగాలనుంచి విరమించటానికి వయస్సును పొడిగించమని ప్రసిద్ధి చెందిన జాతీయవాద పత్రికలలో కొన్ని లేఖలను చదివాను. 55 నుంచి 58 లేక 60 సంలకు హెచ్చించమని కొందరు వ్యక్తపరిచారు. మనదేశంయొక్క ప్రస్తుతసందిగ్ధస్థితిలో వయసును హెచ్చించుట దేశానికి శ్రేయోదాయకం కాదని నా తలంపు. అఖిలభారత కాంగ్రెసు కమిటీలో మొన్ననే రాష్ట్రపతి కృపలానీ గారు ఇలా ఉద్ఘోషించారు:-"బ్రిటిష్ ప్రభుత్వ పరిపాలనలో, కరుడుగట్టిన నియమాల పద్ధతి అన్యాయం, లంచగొండితనం, దొంగ వ్యాపారం, మొదలైనవి ఈనాడు కనూ ఉండుట విషాదకరమైన విషయం .....రాజ్యాంగ భవనం (Secretariat) పైమనస్వరాజ్యపతాకం ఎగురుతున్న యీనాడు కూడ, పూర్వంలాగే సామాన్య ప్రజానీకం దోపిడికి, అన్యాయ అకృత్యాలకు అహుతి అవుచున్నది." ప్రభుత్వ ఉద్యోగాల నుండి చాలించుకొనే వయస్సును పొడుగించమని కోరేవారికి, మన రాష్ట్రపతిగారి నిశిత విమర్శన ఎంతో కఠినమయినదిగా తోచవచ్చును. అది ఎంతమాత్రమూ కఠినమయినదికాదు.

ఉద్యోగస్తులు తమ అలవాట్లను మార్చుకోజాలకున్నారు. వీరు ప్రభుత్వంలో ఉన్నంతకాలము మార్పులు రాజాలవు. వీరిని ఉద్యోగాల్లోనుంచి ఎంత త్వరగా విరమించుకొనేలాచేస్తే, దేశానికి అంత మంచిది. అనగా 50 ఏళ్ళు లేక 45 ఏళ్ల వయస్సుకే విరమించుకొంటే బాగుంటుంది. వాళ్లసానే, దేశభక్తులు, విద్యావంతులు శక్తిమంతులయిన యువకులకు స్వరాజ్య పరిపాలనా యంత్రాన్ని ఒప్పగించాలి.

సాలూరు తాలూకా వ్యవసాయదార్ల సభ

సాలూరు, డిసెంబరు 6: ఈ తాలూకా వ్యవసాయదారుల మహాసభ శ్రీ చిక్కాటి పరశురాము నాయుడుగారి అధ్యక్షతను జరిగెను. శ్రీ కె. వెంకట నారాయణగారు ప్రారంభించారు. జమీందారీ రద్దుబిల్లును వెంటనే చట్టం చెయ్యాలనీ, జమీందార్లకు పరిహారం యివ్వనవసరంలేదనీ తీర్మానించారు. కంట్రోళ్లను రద్దుచేయాలనీ, వ్యవసాయమున కవసరమగు వసతులు కల్పించాలనీ, సాలూరు బొబ్బిలి రైలుదారిని పునరుద్ధరించాలనీ తీర్మానించారు.

గ్రామ పంచాయితీలను ఏర్పాటుచేయవలసిందనీ, విశాఖపట్నం జిల్లాను రెండు భాగాలుగా విభజించి పార్వతీపురం, బొబ్బిలి, సాలూరు తాలూకాలను చిక్కాకోల్‌తో కలుపుటను ఖండిస్తూ తీర్మానించారు.

బాహుసారక్షత్రియ సంఘ స్థాపన

అళ్లగడ్డ, డిసెంబరు 1: కర్నూలుజిల్లా అళ్లగడ్డగ్రామ బాహుసార క్షత్రియులు నిన్న సమావేశమై ఒక సంఘమును స్థాపించి, దానికి అధ్యక్షుడుగా కురుపంచాడె వెంకటసుబ్బారావుగారిని, ఉపాధ్యక్షుడుగా బి. బాలస్వామిరావుగారిని ఎన్నుకొన్నారు.

ముస్లింలీగు రద్దు

గుంటూరు, డిసెంబరు 5: ఈ పట్టణ ముస్లింలీగ్లు జనాబ్ మహమ్మదు మస్తాన్‌గారి అధ్యక్షతను సమావేశమై పట్టణ ముస్లింలీగును రద్దుచేయుటకును అజాద్ నాయకత్వమును అంగీకరించుటకును తీర్మానించారు. స్వ. వి.

ఎలెక్ట్రిక్ కంపెనీ: పొరుల మెమోరాండం

ఒంగోలు ఎలెక్ట్రిక్ సప్లయింగు కంపెనీ సక్రమంగా విద్యుత్ సరఫరా చేయక, ప్రజలను, పురపాలకసంఘమువారిని నానాయిబ్బంది పెట్టుచుండుటవల్లను, యీపట్టణము డెవలప్‌మెంట్ స్కీంలో చేరియుండుటవల్లను, ప్రభుత్వంవారు యీ కంపెనీని వెంటనే స్వాధీనపరచుకొని ధర్మబద్ధమగు అమలు పర్చవలెనని, తదితరవివరములతో, మున్సిపల్ కమిషనర్లు లాయర్లు, కన్యూమర్సు, ప్రభుత్వమునకు ఒక మెమోరాండం పంపిరి. ప్రత్యేకంగా చేర్పాలు చేయబడిన ఈకాపీలు, ప్రధాన మంత్రికి, పరిశ్రమల శాఖామంత్రికి చీఫ్ ఎలెక్ట్రికల్ యిన్స్పెక్టరుకు, డెవలప్‌మెంటు కమిషనరు తదితర ఆఫీసర్లకు పంపబడినవి. (స్వ. వి)

కాందిశీక బాలిక మరణం

తాడేపల్లిగూడెం, డిసెంబరు 5: పైదాబాద్ నుండివచ్చిన కాంటీకులలో 4 గురు మార్వాడీస్త్రీలు స్నానం చెయ్యటానికి కాలవకి వెళ్ళారు. వారిలో ఒకబాలిక (12 సం) స్నానం చేస్తు కాలవలో మునిగిపోయింది. చాలమంది కాలవలో దూకి వెదికారు, కాని ఆబిల్ల జాడ తెలియలేదు. (స్వ. వి.)

స్వతంత్ర భారతదేశపు
ప్రథమ
అఖిలభారత
ప్రదర్శనము

పరిశ్రమలు - వ్యవసాయము
ఆరోగ్యము - విద్య - కళలు
ETC.

1948 ఫిబ్రవరిలో కలకత్తా యీడెన్ గార్డెన్సు వద్ద.

దేశములో నిలవయున్న స్టాపుల ప్రదర్శనము
నూతన భారత నిర్మాణము
లక్షలకొలది ప్రజల కొనుగోలుశక్తిని హెచ్చించుట.
కేంద్ర, రాష్ట్రీయ ప్రభుత్వములు, భారత సంస్థానములు ఇందులో పాల్గొనుచున్నవి.

ముందుగానే బుకింగు చేసికొనుడు.

HONY. GENERAL SECRETARIES
ALL INDIA EXHIBITION
6. OLD POST OFFICE STREET
CALCUTTA 1.
phone : Cal, 4864 Gram : 'SIPUBSYN'

సౌత్ ఇండియన్ రైల్వే

సౌత్ ఇండియన్ రైల్వే గ్రెయిన్‌షాపులకు 1947 సంవత్సరం డిశంబరు 1948 జనవరి నెలలలో
కందిపప్పు, మినుములు, పెసలు, సప్లయిచేయుటకు టెండర్లు

సౌత్ ఇండియన్ రైల్వే గ్రెయిన్‌షాపులకు 1947 సంవత్సరం డిశంబరు, 1948 సంవత్సరం జనవరి నెలలలో కందిపప్పు, మినుములు, పెసలు సప్లయిచేయుటకు 2-వ పేరా 5-వ కాలములో చెప్పిన విధముగా సూపర్ స్క్రైబ్ చేసి, సీల్డు కవర్లలో విడివిడిగా టెండర్లు 16-12-1947 తేది మధ్యాహ్నం 12 గంటలవరకు డిప్యూటి జనరల్ మేనేజరు (గ్రెయిన్‌షాపులు) వారిచే తీసుకొనబడును.

2. ప్రతి సరుకులోను కావలసిన మొత్తపు పరిమాణములు ఈ దిగువచూపబడినవి.

సీరియల్ నెంబరు	సరకు	యూనిట్	కావలసిన మొత్తం	టెండరు పైన వ్రాయవలసినది.
1	2	3	4	5
1	కందిపప్పు	నికరంగా 60 మద్రాసు పళ్లు గల బస్తా	1200 బస్తాలు	"GS. 949/D/Dec.'47"
2	మినుములు	నికరంగా 60 మద్రాసు పళ్లు గల బస్తా	1200 బస్తాలు	"GS. 949/B/Dec.'47"
3	పెసలు	నికరంగా 60 మద్రాసు పళ్లు గల బస్తా	300 బస్తాలు	"GS. 949/GG/Dec.'47"

నోటు:-పైన చూపబడిన వాటికంటె తక్కువ మొత్తములకు గూడ టెండర్లు పంపిన ఆలోచింపబడును.

3. టెండర్లు పెట్టదలచువారు నిర్ణీతఫారంలో టెండర్లు పంపవలయును. దిగువ సంతకముదారుకు దరఖాస్తు చేసినచో షెడ్యూలు, స్పెసిఫికేషనులతో కలిసిన నిర్ణీతఫారములు ఉచితముగా పొందవచ్చును.

తిరుచినాపల్లి, 4-12-1947.

డిప్యూటి జనరల్ మానేజరు,
గ్రెయిన్‌షాపులు.

మదరాసు రేసులు
1947-48
13-12-1947 తేది శనివారము
మద్రాసు కప్

పంచదార దొరకడం లేదూ?
అబద్ధం! మీకు పంచదారదొరకుతుంది.
అధికంగా కూడానూ!
టీ, కాఫీ, విస్కీలు, మిఠాయి దినుసులు, కనఫెక్షనరీ, ఎయిరేటెడ్ వాటర్సులో సుగర్లెస్ టాబ్లెట్లు ఉపయోగించండి
ఆల్కహాలు, ఇతర హానికరమైన పదార్థములు చేర్చబడలేదు. ఒక్క టాబ్లెటు ఒక తులం పంచదారకు సరిపోతుంది. 1000 టాబ్లెటుగల సీసా 1-కి రు 6/-. వి.పి. ఉచితం. హోల్‌సేల్ రేట్లకొరకు అడగండి. ఏజన్సీవివరములకు: ఇంగ్లీషులో వ్రాయండి
Red Star Chemical Works,
63, Princess Street, Bombay 2
స్థానికముదు: ఎమ్. త్రేయ. పో.బా.27. గుంటూరు.

చిత్రకోట ఉబ్బసమందు

దీనిని 27-12-47 పూర్ణమినాడు ఒక హోలాడు సేవించినచో ఉబ్బసవ్యాధి వెంటనే పడుపగుతుంది. బాబులు ఇంగ్లీషులో వ్రాయవలెను.
SRI MAHATMA KHAKI BABA
Damaharan Ayurvedic Ashram,
CHITRAKOT (U. P.)

బహిష్టు కొరకు 4, 5 నెలల మంచి గూడ ఆగిపోయి వస్తుటకి. "రాజా ప్రబర్తక్" మందు వాడితే, వెంటనే మలబంధం ప్రారంభమౌతుంది. విరిపాయమైనది. ఖరీదు రు. 2-8-0 పోస్టేజి అ. 12 లు. వంతున విగ్రహానికి "గర్భదాధావల" ఖరీదు రు 2/-లు. పోస్టేజి అ. 12 లు. ధాతుపుష్టికి, ఆకలికి, నరములు బలహీనతకు "విశ్వకిరీ"వాడండి. బుడ్డి రు 2.0-0 పోస్టేజి అ.12లు.
Calcutta Ayurved Pharmacy, (A)
163-1, Cornw